ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
గురువారం 14, డిసెంబర్ 2023 16 పేజీలు



## మత్స్యావతారంలో భక్తులను ఆశీర్వదించిన రామయ్య

-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


-నేడు కూర్మావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రామయ్య

2వ పేజీలో...



2 లో..

# అడవిలో.. హైటెన్షన్!



-భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్టులు

-ఈ నెల 22న బంద్

-పీఎల్‌జీఏ వారోత్సవాల ఆడియో విడుదల

-పెద్ద ఎత్తున పాల్గొన్న యువత

-రిక్రూట్‌మెంట్ జరిగినట్లు వినికిడి

-అప్రమత్తమైన పోలీసులు

-అడుగడుగునా నిఘా

-అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం

చర్ల, ప్రభాతవార్త : దండకారణ్యంలో మావోయిస్టులు తమ దూకుడును ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తుంది. డిసెంబర్ 2 నుండి 8 వరకు జరిగిన పీఎల్‌జీఏ వారోత్స వాలను విజయవంతంగా నిర్వహించిన మావోయిస్టులు అందుకు సంబంధించిన ఆడియో టేపులను పత్రికలకు విడుదల చేసి సంచలనం కలిగించారు. బీజాపూర్ సుక్మా జిల్లా సరిహద్దుల్లో జరిగిన వారోత్స వాల్లో పెద్ద ఎత్తున ఆదివాసీలు పాల్గొన్నారు. ఇదే సమయంలో నూతన రిక్రూట్‌మెంట్‌లు కూడా



2 లో..

# జంప్.. జిలానీ

మళ్లీ వస్తామంటున్న సీపీఐ కౌన్సిలర్లు...

మేం ఇచ్చిన డబ్బులిస్తేనే పంపిస్తామంటున్న బీఆర్ఎస్ నాయకులు..?

ఏం చేయాలో తెలియక అయోమయంలో కౌన్సిలర్లు

రీఎంట్రీపై తేల్చని పార్టీ నాయకత్వం

కొత్తగూడెం, ప్రభాతవార్త: "అసలు ఒక్కొక్కసారి మనకు అదృష్టం వరిస్తుందో లేదో కానీ... దురదృష్టం మాత్రం వెంటాడుతూనే ఉంటుందని చెప్పడానికి ఈ సంఘటన నిజం చేస్తుందనే చెప్పాలి... ఎందుకంటే ఏదో ఆశించి... ఆ పార్టీ అధికారంలోకి వస్తే తమకు మంచి జరుగుతుందని భావించి తల్లిలాంటి పార్టీని వీడి కారెక్కిన కౌన్సిలర్లకు చుక్కెదురు అయినట్లైంది..." ఏదో పొడిచేస్తాం... ఏదో చేసేస్తాం... మా మద్దతు మీకే... మీ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో చేసిన

# సర్కార్‌కే మస్కా

అశ్వారావుపేట-ప్రభాతవార్త : అనగనగా అదో పబ్లిక్ సెక్టార్. బిఆర్ఎస్ టైంలో విచ్చలవిడిగా దీన్ని ఆక్రమించుకున్న ఇతర శాఖల పెద్దలనేకమందిని.,కాంగ్రెస్ సర్కార్ మెడబెట్టి గెంటేందుకు ఇచ్చిన ఆర్డర్ ఎందుకూ పనికిరాకుండా పోయింది. ఓ అమాత్యుణ్ణి ప్రసన్నం చేసుకుని, ఇక్కడే శాశ్వతంగా తిష్ఠవేసుక్కూర్చునేందుకు సిగ్గువదిలేసి తంటాలు పడుతున్నట్లు విమర్శలు పెల్లుబుకుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నామినేటెడ్ పద్ధతిలో ఛైర్మెన్ పదవులు పొందిన వారితోపాటుగా, వారు తమ సాయంకోసం రకరకాల మార్గాల్లో నియమించుకున్న అన్ని రకాల ఉద్యోగులనూ సాగనంపుతూ రేవంత్‌రెడ్డి గవర్నమెంట్ ఇచ్చిన జీఓ బేఖాతరైపోయింది.



పొమ్మన్నా పోకుండా వేళ్లాడతాం

సిఎస్ ఆర్డర్‌ని లెక్కచేయం

అధికారం లేనప్పుడు అవమానించారు

ఇప్పుడు కాళ్లబేరానికి తంటాలు పడుతున్నారు

ఓ ప్రభుత్వరంగ సంస్థలో వలసవాదుల వింత పోకడలు

నేటికీ క్షేత్ర సందర్శనలతో అధికార దర్పం

2లో...



2లో...

## నేడు కొత్త ఛాంబర్‌లోకి మంత్రి పొంగులేటి

ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సచివాలంలో తనకు కేటాయించిన కొత్త చాంబర్‌లోకి గురువారం ప్రవేశం చేయనున్నారు.



16లో...

## మత్స్యావతారంలో పర్ణశాల రామయ్య

## వైద్యాధికారులు మాతాశిశు ఆరోగ్య పరిరక్షణకు శ్రద్ధ వహించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల



16లో...

# సర్కార్‌కే మస్కా

(మొదటి పేజీ తరువాయి..)

ఇలాంటివేవీ తమకు వర్తించవన్నట్లుగాను.,ఏ ప్రభుత్వం వచ్చినా అన్నిట్లో తమ లాబీలు బలంగా ఉంటాయన్నట్లుగానూ వీళ్ళు వ్యవహరిస్తున్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు-కార్యకర్తలు ఆశ్చర్యపోతున్నారు. ఇన్నాళ్ళూ వీళ్ళ ఆగడాలను భరిస్తూ వచ్చామని, తమ ప్రభుత్వం వస్తే ఈ బాధలు తప్పుతాయని ఆశించిన వారికి నిరాశే ఎదురవుతున్నది. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

**జిఓ 1624 బేకాతర్ :**

కెసిఆర్ పాలనలో తెలంగాణా వ్యాప్తంగా మొత్తం 54 కార్పొరేషన్లకు నామినేటెడ్ విధానంలో ఛైర్మెన్ల నియామకం జరిగిన విషయం తెలిసిందే. వీరంతా తమ సహాయకులుగా వివిధ ప్రభుత్వ శాఖలనుంచి డిప్యుటేషన్లమీద ఉద్యోగులకు మళ్ళించుకున్నారు. దాదాపు అన్ని కార్పొరేషన్లూ వివాదాల్లో చిక్కుకున్నాయి. దీంతో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీప్రమాణం చేయగానే దీన్ని అరికట్టేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు మొదలెట్టారు. జీఓ ఆర్‌టి నెంబర్: 1624/తేది:10.12.2023 ప్రకారం 54 మంది కార్పొరేషన్ల ఛైర్మెన్లపదవులను తీసేశారు. దీంతోపాటే "పర్సనల్ ఎంగేజ్డ్ కాంట్రాక్టర్లు.,ఔట్‌సోర్సింగ్.,హైర్డ్‌బేస్డ్ వగైరా.,వ్యక్తిగత సహాయకులు.,ఇతర సభ్యులు" అందరి డిప్యుటేషన్లను రద్దు చేశారు. ఇందులో ఎవరైనా పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు డిప్యుటేషన్లమీద కార్పొరేషన్లలోకి మళ్ళింపబడితే.,వారిని ఆయా ప్రభుత్వ శాఖల స్పెషల్‌ఛీఫ్‌సెక్రటరీలు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, సెక్రటరీలు, స్పెషల్ సెక్రటరీలు, తక్షణం ఆ డిప్యుటేషన్లను ఉపసంహరించుకుని, తిరిగి వారి స్వస్థలాలకు (పేరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కి) తీసుకోవాలని ప్రభుత్వం అందులో ఆదేశించింది. ఛైర్మెన్లకు లేదా కార్పొరేషన్లకు పర్సనల్ స్టాఫ్‌గానో, పిఎలుగా, పిఎస్‌లుగా, ఓఎస్‌డిలు గా పనిచేసిన ప్రతీ ప్రభుత్వోద్యోగినీ వారి మదర్‌డిపార్ట్‌మెంట్‌కి పంపేయాలని చెప్పారు. 07.12.2023 తేదీనుంచి ఇవి విధిగా అమలయితీరాలని కూడా హుకుం జారీ చేశారు.


GOVERNMENT OF TELANGANA
ABSTRACT
GENERAL ADMINISTRATION (GENERAL, L&C) DEPARTMENT

**కానీ ఏం జరుగుతున్నది ?**

ఓ పబ్లిక్ సెక్టార్‌లో ఈ ఆదేశాలు అమలు కావడంలేదు. నిన్నమొన్న కూడా కొందరు డిప్యుటేషన్లమీద వెలగబెడుతున్న వారు క్షేత్రసందర్శనలు, సమీక్షలు జరిపారు. 07.12.2023 నుంచీ వీళ్ళంతా వారి సొంతశాఖలకు పోవాలని ప్రభుత్వం సాక్షాత్తూ గవర్నర్ తరఫున ఉత్తర్వులు ఇస్తే.,మరి ఇది వీళ్ళకి వర్తించదా అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. వీళ్ళు మోనార్క్‌లేమో అన్న అనుమానాలూ కలుగుతున్నాయి. ఒక వేళ తిరిగి ఇదే ఉద్యోగులను ఇక్కడే కొనసాగించే పక్షంలో దానికి మరో జిఓ వ్యవహారం ఉంటాయికదా. అవేమీ లేకుండా ఇక్కడే ఎలా వేళ్ళాడుతున్నారో అంతుపట్టడంలేదు. ఓ కీలక అమాత్యుని పేరు చెప్పుకుని పబ్బం గడుపుతున్నట్లు తెలుస్తున్నది. మరి ఆ అమాత్యుడికి కూడా వీరి గతమంతా కొట్టినపిండే. అయినా వీరి పక్షాన నిలబతారా లేక ఆయన పేరు వీళ్ళే చెప్పుకుంటున్నారా అనేది తేలాల్సి ఉన్నది. ఇదే ప్రతినిధిని అధికారం లేనప్పుడు అవమానించారనే వార్తలు కూడా ఇంతకుముందు వెలువడ్డాయి. ఓ బదిలీ వ్యవహారపు నేపథ్యం ఆటలు సాగనీయకపోవచ్చనే భావనలు కూడా లేకపోలేదు. ఏం జరుగుతుందో వీళ్ళు ఎంత వరకూ ప్రస్తుత సర్కార్‌ని మస్కా కొట్టి మనుగడ సాగిస్తారో భవిష్యత్తు చెప్పాలి.

## అడవిలో హై టెన్షన్ ..!

జరిగినట్లు తెలిసింది. వారం రోజుల పాటు జరిగిన వారోత్సవాలలో తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో నివసించే ఆదివాసీలు వందలాదిగా పాల్గొన్నారు. ఇదే విషయంపై సరిహద్దు పోలీసులు, మావోయిస్టు వారోత్సవాలలో ఏపి గ్రామాలకు చెందిన ఆదివాసీలు వారోత్సవాలకు వెళ్ళారు అన్న కోణంలో పోలీసులు ఆరా తీసి అటువంటి వారిని సమీప స్టేషన్‌లకు పిలిపించి తీవ్ర హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంకోసారి మావోయస్టులు పిలిస్తే వెళ్ళవద్దని హుకుం జారీ చేసినట్లు సమాచారం.వారోత్సవాలు గడిచి పట్టుమని పది రోజులు కాకుండానే మరళా మావోయిస్ట పార్టీ భారత్ బంధ్‌కు పిలుపునివ్వడంతో మన్యం ప్రాంతంలో నివసింప ఆదివాసీలు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

**-వాళ్ళు రమ్మంటారు .. వీళ్ళు వద్దంటారు**

సరిహద్దు ప్రాంతాలలో పుట్టడమే తాము చేసుకునన పాపమా అని ఆదివాసీలు నిత్యం ఆందోళన చెందుతున్నారు. మావోయిస్టులు దండకారణ్యంలో జరిగే సభలకు సమావేశాలకు రావాలని, వెళ్ళకపోతే వాళ్ళతో ఇబ్బందులు .. వెళితే పోలీసులతో చిక్కు వస్తుందని అటవీ ప్రాంతాల గిరిజనం వాపోతున్నారు. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉన్నాయని మా బ్రతుకులు అని వాపోతున్నారు. వాళ్ల రమ్మంటారు వీళ్ల వద్దంటారు ఎం చెయ్యాలో పాలుపోవడంలేదని ఆదివాసీల వేదన చెందుతున్నారు. కాగా పిఎల్‌జిఏ వారోత్సవాలను ఘనంగా నిర్వహించిన ఆదివాసీలు అందుకు సంబంధించిన ఆడియో టేపులు విడుదల చేసినట్లు తెలిసింది. ఈ క్రమంలో నూతన రిక్రూట్‌మెంట్‌లు జరిగినట్లు వినికిడి.

**-అప్రమత్తమైన పోలీసులు**

మావోయిస్టులు భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం అయ్యారు. దండకారణ్యంలో మావోయిస్టులే లక్ష్యంగా చేసుకొని ఓ వైపు విస్తృత కూంబింగ్ చేపడుతున్నాయి. గ్రేహౌండ్స్ బలగాలు మరోవైపు సిఆర్‌పిఎఫ్ స్పెషల్ పార్టీ పోలీసులు సరిహద్దు ప్రాంతాలలో భద్రతను కట్టుదిట్టం చేసారు. స్థానిక పోలీసులు ప్రధాన రహధారులపై గస్తీ తిరుగుతూ అనుమానితులను ప్రశ్నించి వదిలేస్తున్నారు. అటవి ప్రాంతాల నుండి సరిహద్దు గ్రామాలకు వచ్చే వారిపై నిఘాను మరింత కట్టుదిట్టం చేసారు.

**-భారత్ బంద్‌ను విజయవంతం చెయ్యండి**

ఝార్ఖండ్ బిహర్ విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం, మావోయిస్టు పార్టీపై ప్రజలపై కొనసాగుతున్న ప్రభుత్వ భద్రతా బలగాల విచక్షణా రహిత సైనిక దాడులను ఖండించాలని డిసెంబర్ 16 నుండి 22 వరకు దేశ వ్యాప్తంగా ప్రచారం ఆందోళన వారాన్ని పాటించాలని ఈనెల 22న జరిగే భారత్ బంద్‌ను విజయవంతం చెయ్యాలని మావోయిస్టు రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పత్రికలకు లేఖ విడుదల చేసారు. దేశ వ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమాన్ని అణిచివేసేందుకు ప్రత్యేక కమాండోలను ఏర్పాటు చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున సాయుధ బలగాలను ఏర్పాటు చేసి ఎడతెరిపి లేకుండా దాడులు చేస్తున్నాయని అన్నారు. ఈ అసమాన దాడులను అఖండ ధైర్య సహసాలతో ఎదుర్కొంటూ ప్రజల ప్రజా ఉద్యమాలలో రక్షణలో నిమగ్నమైనవీర పిఎల్‌జిఏ విప్లవ ప్రజా సంఘాలను విప్లవ వందనాలు కల్పిస్తున్నట్లు తెలంగాణ మావోయిస్టు పార్టీ ప్రకటించింది. బంద్‌ను దేశ వ్యాప్తంగా విజయవంతం చెయ్యాలని అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.

## జంపు జిలానీ...

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నామని చెప్పిన నాయకులు, కౌన్సిలర్ల మాటల వెనుక లక్షల రూపాయలు దాగి ఉన్నాయని ఇప్పుడిప్పుడే అవగతమవుతోంది. ఒక్కో కౌన్సిలర్‌ను సుమారు రూ.20 లక్షల వరకు పెట్టుబడి పెట్టి కొనుగోలు చేసుకున్నారని... తీరా బీఆర్‌ఎస్ పార్టీ ఓడిపోయిన తర్వాత... అదికారంలోకి కాంగ్రెస్ పార్టీ రావడం, కొత్తగూడెం నుంచి సీపీఐ అభ్యర్థి ఎమ్మెల్యే కావడంతో గత్యంతరం లేక మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు తొంగి చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం తెలుసుకున్న కారు పార్టీ నాయకులు అసలు మీరు ఎలా వెళ్తారో చూస్తామని, మీకు ఎన్నికల సమయంలో ఇచ్చిన డబ్బులన్నీ ఇచ్చిన తర్వాతే వెళ్లాలని షరతులు పెట్టడంతో ఏం చేయాలో తేల్చుకోలేని స్థితిలో ఉన్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జిల్లాలో రాజకీయ పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. నిన్నమొన్నటి వరకు ప్రతిపక్ష పార్టీలను వీడి అధికార పార్టీలోకి జంప్ అయిన నేతలు తిరిగి సొంత గూటికి వెళ్లేందుకు మార్గాలు వెతుక్కుంటున్నారు. మారుతున్న రాజకీయ సమీకరణాలకు తొలి వేదికగా జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నిలుస్తోంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎలాగైనా పోటీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పట్టుబట్టారు. అనుకున్నట్టుగానే బీఆర్‌ఎస్‌తో పొత్తు చెడినా ఓపికగా కాంగ్రెస్‌తో జత కట్టి సీటు సాధించారు. ఈ క్రమంలో కొత్తగూడెం సీటు నుంచి కూనంనేని పోటీ చేయడం సరికాదనే డిమాండ్ తెరపైకి వచ్చింది. సీపీఐకి కొత్తగూడెం మున్సిపాలిటీలో మొత్తం ఎనిమిది మంది కౌన్సిలర్లు ఉండగా, అందులో ఐదుగురు కౌన్సిలర్లు కూనంనేనికి టిక్కెట్ ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. అయితే వీరి డిమాండ్‌ను పార్టీ పెద్దలు పరిగణలోకి తీసుకోలేదు. దీంతో ఐదుగురు కౌన్సిలర్లు నవంబర్ రెండో వారంలో సీపీఐ పార్టీని వీడి గులాబీ కండువాలు కప్పుకున్నారు. వీరంతా జంప్ కావాలనే ఏదోఒక సాకు చూపించి పార్టీని వీడి వెళ్లినట్లు క్రియేట్ చేసుకున్నారు. పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డ చందంగా ప్రస్తుతం కౌన్సిలర్ల పరిస్థితి తయారైంది.

**– ఏం చేయాలో తెలియక అయోమయంలో కౌన్సిలర్లు**

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల పర్వం పూర్తయ్యే సమయానికి సీపీఐ అభ్యర్థి కూనంనేనికి గెలుపే అవకాశాలు తక్కువగా కనిపించాయి. కానీ ఆ తర్వాత పొంగులేటి దిశానిర్దేశం, కాంగ్రెస్ అగ్రనేతల ప్రచారం, సీపీఐ, మిత్రపక్షాల సమన్వయంలో పోలింగ్‌కు చివరి వారం రోజుల్లో పరిస్థితులు అంతా తారుమారు అయ్యాయి. గెలుస్తాడని అనుకున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే ఓటమి పాలు కావడంతో, మూడో స్థానంలో నిలిచాడు. అయితే వారు ఎవరైతే గెలుస్తారని ఆశ్రయించారో ఆ నాయకుడు ఓడిపోయాడు... గెలవడని భావించారో ఆ నాయకుడు గెలవడంతో వారంతా అవాక్కయ్యారు. అయితే ప్రస్తుతం ఏం చేయాలో తెలియక దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అసలు తామంతా ఇప్పుడు ఏ పార్టీలో ఉండాలి... కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే పాముకు కోపం అన్న చందంగా వారి పరిస్థితి తయారైంది. అయితే ప్రస్తుత ఎమ్మెల్యేతో మాట్లాడి తామంతా ఖచ్చితంగా సొంత గూటికే వస్తామని విన్నవించడంతో కొన్ని రోజులు ఆగండని చెప్పినట్లు తెలుస్తోంది.

**– మళ్లీ వస్తామంటున్న సీపీఐ కౌన్సిలర్లు...**

ఎన్నిల పలితాల తర్వాత బీఆర్‌ఎస్ పార్టీలో పరిస్థితులు ఆశాజనకంగా లేకపోవడంతో ఆ పార్టీలో ఇటీవల చేరిన ఐదుగురు కౌన్సిలర్లు తిరిగి సొంత గూటికి వెళ్లే ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. ఈ మేరకు సీపీఐ అధినాయకత్వంతో మధ్యవర్తుల ద్వారా వర్తమానం పంపినట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన కూనంనేని సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తామంతా పార్టీలోకి వస్తామంటు అభ్యర్థించడం జరిగింది.అయితే అవసరం ఉంటే పార్టీని వాడుకోవడం, లేకపోవడంతో కాలితో తన్నినట్లుగా ప్రవర్తించిన వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ పలువురు సీపీఐ నాయకులు చెప్పకనే చెప్తున్నారు. ఎన్నికల సమయంలో తమ ఓటమి కోసం పనిచేసిన వారిని మరలా పార్టీలో ఎలా చేర్చుకోవాలంటూ చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. పార్టీ సిద్ధాంతాలను కాదని డబ్బుకు ఆశపడి వెళ్లిన వారికి తగిన బుద్ధి చెప్పాలంటూ పలువురు చెప్తున్నారు. ఏది ఏమైనా సీపీఐని వీడి బీఆర్‌ఎస్‌లో చేరిన వారు మరలా సీపీఐకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నా కానీ... సీపీఐ నాయకులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## మత్స్యావతారంలో భక్తులను ఆశీర్వదించిన రామయ్య

**-ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

**-నేడు కూర్మావతారంలో దర్శనమివ్వనున్న భద్రాద్రి రామయ్య**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం అధ్యయనోత్సవాలు అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీసీతారామచంద్రమూర్తి దశవతారాలలో మొదటి ం ా ఎ ఎ ై న మత్స్యావతారంలో భక్తులకు దర్శనమిచ్చి ఆశీర్వదించారు. రామయ్యను మొదటగా అర్చకస్వాములు మత్స్యావతారంలో అలంకరించి ప్రత్యేక పల్లకీలో బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అనంతరం శ్రీస్వామి వారిని ఊరేగింపుగా దేవస్థాన దక్షిణ ద్వారం గుండా మెట్ల నుండి బయటకు తీసుకుని వచ్చి దేవస్థాన పురవీధులలో మేళతాళాలు మంగళవాయిద్యాలు వేదమంత్రాలు నడుమ ఊరేగించారు. ఊరేగింపుగా బయలుదేరిన శ్రీస్వామి వారి పల్లకీ ముందు దేవస్థాన అధికారులు భవాని రామకృష్ణ, సాయిబాబా, వెంకటేశ్వర్లు, నిరంజన్‌లు కొబ్బరికాయపై హారతి కర్పూరం పెట్టి హారతి ఇచ్చి కొబ్బరి కాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. అదేవిధంగా భక్తజనం శ్రీస్వామి వారికి హారతులు ఇచ్చి, కొబ్బరి కాయలు కొట్టి నీరాజనం పలికారు. స్వామి వారి ముందు భద్రాచలంకు చెందిన కృష్ణప్రేమ కోలాట భజన మండలి కోలాటం ఆకట్టుకుంది. ఊరేగింపు అనంతరం శ్రీస్వామి వారిని మిథిలాస్టేడియంలో భక్తుల సందర్శనార్థం ఆశీనులను చేశారు. అర్చకస్వాములు శ్రీస్వామి వారి మత్స్యావతార విశిష్టతను భక్తులకు వివరించారు. అనేక మంది భక్తులు శ్రీస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు కపిళేశ్వరపురంకు చెందిన ఎన్.నాగలక్ష్మి హరికథలు వినిపించారు. అదేవిధంగా సాయంత్రం 5 గంటల నుండి 5.30 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎన్ శిరీష నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం చెన్నూరుకు చెందిన ఏ.కవితా సత్యమూర్తి సంగీతం మంత్రముగ్ధులను చేసింది. 6 గంటల నుండి 6.30 నిమిషాల వరకు చెన్నైకు చెందిన అపర్ణ సుదీప్ కూచిపూడి నృత్యం, 6.30 గంటల నుండి 7 గంటల వరకు హైద్రాబాద్‌కు చెందిన ఎస్.ఎస్.మీనాక్షి సంగీతం, 7 గంటల నుండి 7.30 వరకు వరంగల్ కు చెందిన శ్రీనిధి కల్చరల్ సేవా సొసైటీ కూచిపూడి నృత్యం, 7.30 నుండి 8 గంటల వరకు భద్రాద్రి సాంస్కృతిక వారధి కూచిపూడి నృత్యం, 8.30 నుండి 9: 15 వరకు బెంగుళూరుకు చెందిన శైలజా పంతులు వారి బృందం ఆధ్వర్యంలో సంగీత కచేరి, 9.15 నుండి 11 గంటల వరకు పర్చూరుకు చెందిన శ్రీనాగాంజనేయ నాట్యమండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణరాయభారము - నాటక ప్రదర్శన భక్తులను మంత్రముగ్ధులను చేసింది. కాగా శ్రీస్వామి వారి నేడు కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**-కూర్మావతార విశిష్టత**

దేవతలు, రాక్షసులు మందర పర్వతాన్ని కవ్వంగా, వాసుకి అనే పామును తాడుగా చేసుకుని, అమృతానికై క్షీరసాగరాన్ని చిలుకుతున్న సమయంలో, ఏ ఆధారం లేక మందరగిరి మునిగిపోగా, దేవతలు, రాక్షసుల ప్రార్థనపై శ్రీహరి కూర్మావతారాన్ని ధరించి మందర పర్వతాన్ని తన వీపున నిలుపుకొని పైకెత్తి సహాయపడ్డాడు. ఈ అవతారాన్ని దర్శించుట వలన శనిగ్రహ సంబంధమైన దోషాలు తొలుగుతాయని వేదపండితుల ఉవాఛ.

## 20 నుంచి కొత్త ఓటరు నమోదు ప్రక్రియ

**తహసీల్దార్ రాఘవరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 ః**

ఈ నెల 20 నుంచి కొత్త ఓటరు నమోదు ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందని మణుగూరు తహసీల్ధార్, అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి వి.రాఘవరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం స్థానిక తహసీల్ధార్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. 2024 జనవరి 1 వరకు 18 ఏళ్లు నిండితే కొత్త ఓటరుగా నమోదు చేసుకోవచ్చు అన్నారు. ఈ నెల 20 తేదీ నుండి అర్హులు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ నెల 20 నుండి జనవరి 5 వరకు ధరఖాస్తుకు ఈసీ అవకాశం కల్పించిందన్నారు. ఓటరు జాబితాలో చేర్పులు, మార్పులు చేసిన నూతన జాబితాను జనవరి 18న విడుదల చేస్తామని అన్నారు. దీనిపై జనవరి 22న అభ్యంతరాలు స్వీకరించి మరోసారి బీఎల్‌వో ఇంటింటికి వెళ్లి పూర్తి స్థాయిలో పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. ఆతర్వాత ఫిబ్రవరి 2న జాబితా పూర్తి చేసి ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రకటిస్తామని, ఫారం 6 ద్వారా నూతన ఓటరు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## నేడు కొత్త ఛాంబర్‌లోకి మంత్రి పొంగులేటి

అనంతరం ఆయా శాఖల మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారు. సెక్రటేరియట్ గ్రౌండ్ ఫ్లోర్(రూమ్ నెంబర్ 10,11,12)లో ఉదయం 9 గంటలకు ఆశీనులు కానున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు వచ్చి కలవొచ్చని మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన విశ్వశాంతి విద్యార్థి

## రూ. 3వేలు ప్రోత్సాహక బహుమతి అందజేత



**సత్తుపల్లి,డిసెంబర్ 13,(ప్రభాతవార్త):** ఈనెల 17న ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి కరాటే పోటీలకు స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో 8వ తరగతి చదువుతున్న గుమ్మడిదల ఉదయ్ కిరణ్ ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం విశ్వశాంతి యాజమాన్యం విద్యార్థిని అభినందిస్తూ రూ. 2000 వేలు,తెలుగు ఉపాధ్యాయులు రామిశెట్టి వెంకటరమణ మూర్తి రూ. 1000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థికి శిక్షణ ఇచ్చిన పిచ్చయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల మొదటి వారంలో నల్గొండ స్టేడియంలో జరిగిన కరాటేపోటీలలో ఉదయ్ కిరణ్ అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానంలో నిలవడం ద్వారా జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. జాతీయ క్రీడలకు ఎంపికైన ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్‌ను పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యనేతను సన్మానించిన ఎమ్మెల్యే డా. రాఘమయి

**సత్తుపల్లి,డిసెంబర్ 13,(ప్రభాతవార్త):** సత్తుపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపార వేత్త వందనపు సత్యనారాయణను ఇటీవల మండలంలోని ఆర్యవైశ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డా. రాఘమయి దయానంద్ దంపతులు ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వందనపు సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో సత్యనారాయణ ఆర్యవైశ్యులు కల్పించినటు వంటి మండల అధ్యక్ష పదవికి న్యాయం చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ గ్రేటర్ అధ్యక్షులు పసుమర్తి గోపాలరావు, మెరిశెట్టి సాంబ కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, ఆర్యవైశ్య ప్రముఖులు హాజరైన వారిలో ఉన్నారు.



# గండి పూడ్చండి -అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి,డిసెంబర్ 13,(ప్రభాతవార్త):** మండల పరిధిలోని రామానగరం గ్రామ సమీపంలో ఇటీవల తుఫాను ప్రభావం మూలంగా చెరువు నుండి వచ్చిన వరద తాకిడికి రోడ్డుకు గండి పడటంతో గంగారం టూ రామానగరం వెళ్లడానికి గ్రామస్తులు నానా అవస్థలు పడుతున్నారు. తుఫాను వల్ల చెరువు నిండి అలుగుపడటంతో ఆ వరద ఉధృతికి రామానగరం సమీపంలోని గంగారం వైపు వెళ్లే రోడ్డుకు గండి పడటంతో గత వారం రోజులుగా ప్రజలు గంగారం వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. వీరు బేతుపల్లి చెరువు నుండి ప్రధాన రహదారికి వెళ్లి గంగారం వెళ్ళాల్సి వస్తుందని, ఎమ్మెల్యే డా. రాఘమయి దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె బుధవారం గండి పడిన ప్రదేశం వద్దకు వచ్చి పరిశీలించి సంబంధిత అధికారులను పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ త్వరలోనే గండి పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, కొత్తగూడెం సింగరేణి ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు,అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.



## ఆర్డీవోను పరామర్శించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి,డిసెంబర్ 13,(ప్రభాతవార్త):** సత్తుపల్లి పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీకి చెందిన ఆర్డీవో అశోక్ చ క్రవర్తి అమ్మమ్మ వేల్పుల సమాధానం బుధవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పట్టణంలోని జవహర్ నగర్‌లోని వారి నివాసానికి వెళ్లి వేల్పుల సమాధానం మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కల్లూరు ఆర్డీవో అశోక్ చక్రవర్తిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా. రాఘమయి సానుభూతి తెలిపారు.



## గోపాల్ రెడ్డిని సత్కరించిన మహిళా సర్పంచులు

**కామేపల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త) :**



టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ మహిళా సర్పంచులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కామేపల్లి మండలం పాత లింగాల గ్రామంలోని వారి నివాస గృహంలో ఊట్కూర్ సర్పంచ్ కొడెం సులోచన, తాళ్ల గూడెం సర్పంచ్ లకావత్ సునీత, కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బి.అనురాధ బుధవారం ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు. ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించటం రాష్ట్రంలో అధికారాన్ని హస్తగతం చేసుకోవడంతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి వారు సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జి. బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పీఆర్వోగా మండలవాసి

**కారేపల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త) :** కారేపల్లి సింగరేణి మండలం కొత్తకమలాపురం కు చెందిన దూదిపాళ్ల విజయ్ కుమార్ డిల్లీ లో సీఎం రేవంత్ రెడ్డి కి పీఆర్వోగా నియమితులైనారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. సీనియర్ పాత్రికేయుడైనా దూదిపాళ్ల విజయ్ కుమార్ ప్రముఖ దినపత్రిక ఈనాడు ఢిల్లీ ప్రతినిధిగా పనిచేస్తున్నారు. ఈనాడు దినపత్రికలో అంచలంచెలుగా ఎదిగిన విజయ్ కుమార్ ప్రతిభను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పీఆర్వోగా నియమించింది. సీఎం రేవంత్ రెడ్డికి పీఆర్వోగా విజయ్ కుమార్ నియామకం పట్లా మండలంలో అభినందనలు వెలువెత్తాయి.



# నేరాలు-దారుణాలు

## ప్రభుత్వ సబ్సిడీ పై ఎల్ఈడి బల్బుల పంపిణీ



**కామేపల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త) :** కామేపల్లి మండలంలో ప్రభుత్వ సబ్సిడీ పై ఎల్ఈడి బల్బుల పంపిణి కార్యక్రమంను ఎంపీడీఓ కె. విజయ భాస్కర రెడ్డి బుధవారం ప్రారంభించారు. బల్బులు కావలసిన వారు మీ గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంట్ బిల్లును చూపించి మెరుగైన మన్నికైన 5 సరికొత్త 12 - 3,7 వాట్ ,2 ఎల్ఇడి బల్బులను 3 సం వారంటీతో పొందండి అని తెలిపారు. ఒక్కో బల్బు కేవలం 25 రూపాయలు మాత్రమే ( మీ పాత 60 లేదా 100 ల ఎర్ర బల్బులు మాకు ఇచ్చి ఒక్కో బల్బునకు 10 రూ అదనంగా పొందగలరు ఒక్క మీటరు కు 5 బల్బులు మాత్రమే ఇవ్వబడును. 5బల్బ్ లను 125 రూ లకు 3 సంవత్సరాల వారంటీ తో పొందగలరని కోరారు. మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు వారి వారి గ్రామాలలో కరెంటు బిల్లులు కట్టించుకునే దగ్గర బల్బులు లభించును, కావున అందరు ఈ సదవకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు. కావలసిన వారు ఎ. రమేష్ 9390425287 ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కడుపు నొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

**పెనుబల్లి, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)** ఓ వివాహిత మహిళ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని మండాలపాడు గ్రామానికి చెందిన భోగి భవాని (31) గత కొంత కాలంగా తీవ్ర కడుపులో నొప్పితో బాధపడుతుంది. ఈ క్రమంలో ఈ నెల 11వ తేది తీవ్ర కడుపులో నొప్పి రాగా బాధను భరించలేక పురుగు మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త రమేష్ పొలం నుండి వచ్చి భార్య భవానిను హుటాహుటిన పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతిచెందింది. మృతురాలి పుట్టినిల్లు సత్తుపల్లి మండలం సదాశివునిపాలెం కాగా మృతురాలి తల్లి కందుకూరి నరసమ్మ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బైక్ చోరీ

**పాల్వంచ క్రైం, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):** పాల్వంచలోని బొల్లోరిగూడెం స్వాతిస్కూల్ రోడ్‌లో నివాసం ఉంటున్న బోడా కుమార్‌కు చెందిన బైక్ టీవీఎస్ 28 కే 0154ని ఈ నెల 10వ తేదిన సాయంత్రం 6.30 గంటలకు తన ఇంటి ముందు పార్కు చేశాడు. మరుసటి రోజు ఉదయం 8 గంటల సమయంలో లేచి చూడగా తన బైక్ కనపడలేదు. తన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, ఆ బైక్ విలువ రూ.80 వేలు ఉంటుందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు., బాధితుడి ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## లక్ష్మీనారాయణ చిత్రపటానికి నివాళులు..

**తల్లాడ, డిసెంబర్ 13, (ప్రభాతవార్త)** వైరా జట్పీటిసి నంబూరి కనకదుర్గ భర్త గుజ్జు లక్ష్మీనారాయణ చిత్రపటానికి పలువురు నివాళులర్పించారు. స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో దశదిన కర్మను పురస్కరించుకుని లక్ష్మీనారాయణ సహచరులు ఘంటశాల విభావరి ఆధ్వర్యంలో పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా పరిషత్ సీఈఓ వివి. అప్పారావు, ఎంపిపి దొడ్డా శ్రీను, పద్దం కోటిరెడ్డి, గోపిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి పొంగులేటికి సన్మానం

**పాల్వంచ, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):** నూతనంగా రాష్ట్ర హౌసింగ్ శాఖా మంత్రిగా బాధ్యతలు చేపట్టిన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. సెక్రటేరియట్‌లో మంత్రిని కలిసి సన్మానించారు.




## కొనుగోలు కేంద్రంకు తీసుకువచ్చిన ధాన్యం చోరీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన ధాన్యం చోరీకు గురైంది. ములకపాడు గ్రామానికి చెందిన సీ.హెచ్.సాల్మన్‌రాజ్ తాను పండించిన వరి ధాన్యం (సాంబ)ను దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డులో ఉన్న పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్ళి తేమ శాతం ఉండడంతో కొనుగోలు కేంద్రం వద్ద ఆరబెట్టాడు. కొనుగోలు కేంద్రానికి వేరే రైతులు ఎవ్వరూ ధాన్యం తీసుకురాకపోవడంతో సన్మాన్‌రాజ్‌కు చెందిన ధాన్యం రాశి మాత్రమే కేంద్రం వద్ద ఉంది. ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి సమయంలో కొనుగోలు కేంద్రం వద్ద ఉంచిన ధాన్యంకు టార్పాన్‌లు కప్పి సమీపంలో ఉన్న ములకపాడు ఇంటి వద్దకు వెళ్ళారు. ఉదయం కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్ళి చూడగా ధాన్యం కనపడకపోవడంతో ఆందోళన చెందారు. సుమారు 25 బస్తాల ధాన్యం చోరీ అయినట్లు గుర్తించారు. చోరీకి గురైన ధాన్యం విలువ రూ.35వేల నుండి రూ.40వేల మధ్యలో ఉంటుందని అంచనా వేశారు. జరిగిన సంఘటనపై బాధిత రైతు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## రెండవ రోజుకు చేరిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారం రెండవ రోజుకు చేరింది. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సబ్ పోస్టు కార్యాలయం నందు తపాలా ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ నాయకులు మాట్లాడుతూ .. గ్రామీణ తపాలా ఉద్యోగుల న్యాయమైన కోరికలను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాలని కమలేష్ చంద్రకమిటి సూచించిన సానుకూల సమస్యలు పరిష్కరించాలని, సీనియార్టీ 12,24,36 ప్రకారం అమలు పరచాలని, 8 గంటలు పనిదినంగా పరిగణించి జీతం పెంచాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5లక్షలకు పెంచాలని, పెయిడ్ లీవ్‌ను 180 వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం తపాలా ఉద్యోగస్తులకు కల్పించాలని, జీడీఎస్, మరియు వారి కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, రెగ్యులర్ జీడీఎస్‌లు పెట్టినప్పుడు వర్క్‌లోడ్‌తో సంబంధం లేకుండా సబ్‌ట్యూట్‌ను అనుమతించాలని తదితర డిమాండ్‌లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించి గ్రామీణ తపాలా ఉద్యోగులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఏఐజీడీఎస్‌యూ, ఎన్‌యూజీడీఎస్ నాయకులు సీహెచ్ విద్యాసాగర్, ఎస్వీ కోటారెడ్డి, పలువురు బీపీఎంలు, ఏబీఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా క్షేత్రంలోనే ఉంటాం

**-ప్రజల పక్షాన పోరాడుతాం**

**-పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన పోరాడుతాం అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పినపాక నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇటీవల జరిగిన సాధర ఎన్నికల్లో ప్రజా తీర్పు అంగీకరిస్తున్నామని, ఓటమికి తానే పూర్తి బాధ్యత వహిస్తుమని అన్నారు. తన జీవితం అంతా ప్రజలతోనే ఉంటానని తనకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అబద్దాలు ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సమర్ధవంతంగా పని చేసిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజులకే రూ.2లక్షల రుణ మాఫీ ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 6 హామీలు అమలు చేసే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌ల నెంబర్ నెల పెన్షన్‌లను వెంటనే విడుదల చేయాలి

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 2023 నెల పెన్షన్ ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడం వలన పెన్షన్‌లు అనేక ఇబ్బందులు పడతున్నారని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు చల్లగుళ్ళ నాగేశ్వరరావు, భద్రాచలం డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంధు వెంకటేశ్వరరావు, కేవీఎల్‌వీ ప్రసాదలు అన్నారు. బుధవారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పెన్షనర్‌ల సమావేశంలో వారు మాట్లాడుతూ .. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కల్పించుకుని వెంటనే పెన్షన్‌లు విడుదల చేయాలని కోరారు. ఒక నుండి నూతన ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీకి పెన్షన్‌లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఎస్.రాజబాబు, సుబ్బయ్యచౌదరి, సుధాకర్‌రెడ్డి, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, బీ.రాజు, చుక్కా రాంబాబు, వంపన సత్యనారాయణ, సిహెచ్ సుందరనవమని, ఏ.నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ, సరస్వతి దేవీల విగ్రహాలు ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన వాసవి క్లబ్ సారపాక గ్రేటర్**

*సారపాక, ప్రభాతవార్త:*



వాసవి క్లబ్ సారపాక గ్రేటర్, వనిత సారపాక వారి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు గాంధీనగర్‌లో గల ఎంపీపీఎస్ గవర్నమెంట్ స్కూల్ నందు డిస్ట్.వీ106ఏ గవర్నర్ వీఎన్.క్రాన్ కేసీజీఎఫ్ దోసపాటి వెంకటేశ్వరరావు అధికారిక పర్యటనలో భాగంగా మహాత్మా గాంధీ, సరస్వతి దేవి విగ్రహాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిస్ట్ వీ106ఏ క్యాబినెట్ కార్యదర్శి దారా మల్లి ఖార్జున్ రావు, క్యాబినెట్ కోశాధికారి దారా నరసింహారావు, వైస్ గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాసరావు ప్రత్యేక అతిథులుగా సారపాక ఈవీ కంది మహేష్, పీఆర్ఓ కడవంఎడి విశ్వనాథ్ గుప్తా, డిస్ట్రిక్ ఇంచార్జ్ బందారు నరసింహారావు, రీజన్ ఛైర్మన్ చిత్తలూరి రమేష్ బాబు, జోన్ ఛైర్ పర్సన్ గుంటుపల్లి జగదీష్, డిస్ట్రిక్ జాయింట్ సెక్రెటరీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, కేతేపల్లి ప్రవీణ్, చారుగుండ్ల రామకృష్ణ, డిస్ట్రిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వీఎన్ ఫ్యామిలీ కేసీజీఎఫ్ భూమా వెంకట చంద్రశేఖర్, క్లబ్ అధ్యక్షులు కంచర్ల వీరభద్ర రావు, కేతేపల్లి భవాని, కార్యదర్శులు బచ్చు ప్రదీప్, కోశాధికారులు కేదారి శెట్టి వెంకట, నాగ సోమేశ్వరరావు, కంఠాల సింధు, స్కూల్ హెడ్ మాస్టర్ మరింగంటి పద్మావతి, ఉపాధ్యాయులు సపావటి జగన్, ఆకేటి శ్రీనివాస్, ఎస్ఎంసీ ఛైర్మన్ బీ.లక్ష్మీనారాయణ, పచ్చిపులుసు లలిత కుమారి, నిరోష, రాధిక, సునంద, పద్మావతి, సూర్యప్రకాశరావు, రామ్ మోహన్ రావు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే హామీతో దీక్షలు విరమణ

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



భద్రాచలం ఐటీడీఏ ముందు ఈ నెల 11వ తారీఖు నుండి కొనసాగుతున్న రిలే దీక్షలు మూడవ రోజున చేరాయి. బుధవారం దీక్షా శిబిరానికి భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వచ్చి దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింప చేశారు. మీ యొక్క డిమాండ్స్‌ని నేను ముఖ్యమంత్రితో చర్చించి అమలుపరిచే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని దీర్ఘకాలిక ఆదివాసీల సమస్యలపై ఐటీడీఏ పీఓతో చర్చించి అన్ని విధాలుగా అవి పరిష్కారం అయ్యే విధంగా ఐటీడీఏ పీఓతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ లాయర్ అసోసియేషన్ పోరం చీమల నరసరావు, ఉన్నాం సున్నం రమేష్, కారం రమేష్, కొర్సా నరేష్, పూణే కృష్ణ దొర, ఏర్ప ప్రకాష్, కొమరం భద్రమ్మ, కారం సుధా, కారం లక్ష్మీ, పాయం సన్యాసి, వాసం నాగరాజు, యాశం రాజు, సొందే వీరయ్య, కల్తీ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ పీవోను కలిసిన కొండరెడ్లు

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:*



ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నివసిస్తున్న కొండరెడ్ల కుటుంబాల యొక్క మౌళిక సదుపాయాల కొరకు పీఓని కలవడం జరిగింది. గృహ నిర్మాణం, వ్యవసాయ పనిముట్లు, భూ అభివృద్ధి, విద్య, వైద్యం సౌకర్యాలను సక్రమయంగా నిర్వహించాలనే విషయంపై పీఓను కలిసి వివరించారు. ఈ కార్యక్రమంలో చిప్పల వెంకన్న బాబు, యు.రాజిరెడ్డి, బొల్లు సరోజినీ, చిప్పల యశోద, సర్పంచ్ దుర్గ, సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, దుర్గారెడ్డి, రమాదేవి, వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం దేవస్థాన 2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు చెందిన 2024వ సంవత్సరం నూతన ఆంగ్ల భాషలో ఉన్న క్యాలెండర్‌ను దేవస్థాన కార్యనిర్వహణాధికారి సమక్షంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి కార్యాలయంలో దేవస్థానం అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి ఆహ్వానం పలికారు. ముందుగా కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి శాలువాతో సత్కరించారు. వేద పండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ ప్రసాదరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర అభివృద్ధికి మా సూచనలు

## -అఖిలపక్ష సమావేశంలో నాయకులు,మేధావులు

మధిర,డిసెంబర్13(ప్రభాతవార్త

మధిర నియోజకవర్గం అభివృద్ధికి సంబంధించి చేపట్టవలసిన కార్యక్రమాలు,నిర్మాణాత్మక అంశాలపై అఖిలపక్ష రాజకీయపార్టీలకు చెందిన నాయకులు,ప్రజాప్రతినిధులు,విద్యావేత్తలు పలు సూచనలు,సలహాలను ఇచ్చారు. మధిర శాసనసభ్యుడు, డిప్యూటీసిఎం మల్లుభట్టివిక్ర మార్క సూచనల మేరకు బుధవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో కాంగ్రెస్‌పార్టీ మండలకమిటీ అధ్యక్షుడు మిర్యాలరమణ, జిల్లాఅధికారప్రతినిధి వేమిరెడ్డిశ్రీనివాసరెడ్డి, రంగాహనుమంతరావుల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డి రామనాథం, సిపిఐజిల్లా బాధ్యుడు బెజవాడరవిబాబు,సిపిఎం డివిజన్ నాయకుడు కట్టాగాంధి,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మొండితోకజయాకర్, సొసైటీచైర్మన్ బిక్కికృష్ణప్రసాద్, భరత్‌విద్యా సంస్థలఅధినేత శీలంవెంకటరెడ్డి,శ్రీనిధి కళాశాలల అధినేత అనిల్‌నెహ్రూ,వర్తక,వ్యాపారవర్గాలకు చెందిన కోనాజనార్ధన్‌రావు, కళ్యాణపు పుల్లారావు,న్యాయవాది కట్టాపూర్ణచందర్ పలువురు, పలువురు మేధావులు పాల్గొన్నారు. ప్రధానంగా మధిరపట్టణం,మున్సి పాలిటీ అభివృద్ధికి గాను అండర్‌డ్రైనేజీ నిర్మాణం,రైల్వే అండర్‌బ్రిడ్జి నిర్మాణం, ప్రధానరహదారుల విస్తరణ, వర్తకవ్యాపారవర్గాలకు సంబంధించి దుకాణసముదాయాలు, ఆర్టీసిడిపో నుండి మరిన్ని అంతరజిల్లాల,అంతరాష్ట్ర సర్వీసుల పునరుద్దరణ, వైరానదిపై బ్రిడ్జినిర్మాణంతో మధిర-మడుపల్లి అనుసంధానం, వ్యవసాయ కళాశాల,ప్రభుత్వడిగ్రీకళాశాలల విస్తరణ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు,



గ్రామీణరహదారుల విస్తరణ, మౌళికసదుపాయాల కల్పన, సబ్‌కోర్టు భవన నిర్మాణం,సబ్‌కోర్టు ఏర్పాటు వంటి పలు అంశాలపై సూచనలు,సలహాలను ఇచ్చారు. ఈఅంశాలను క్రోఢీకరించి నివేదికరూపంగా డిప్యూటీసిఎంకు అందచేయడం జరుగుతుందని నిర్వాహక నాయకులు తెలిపారు. మరోమారు ముఖ్యులతో డిప్యూటిసిఎం సమావేశం నిర్వహించనున్నారని వారు తెలిపారు. కాగా రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇటువంటి సమావేశాలను ఏర్పాటు చేయడం ద్వారా రాజకీయాల్లో కొత్త ఒరవడిని అమలుచేయడం అభినందనీయమని పలువురు పేర్కొనడం గమనార్హం.




## మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు



బోనకల్, డిసెంబర్ 13, (ప్రభాతవార్త

గోవిందాపురం ఏ గ్రామ పంచాయతీ పరిధిలో కొత్త రైల్వే ఏర్పాటులో భాగంగా రైల్వే గేటు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి పోయింది. దీంతో కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా ఆగిపోయింది. బుధవారం రైల్వేగేటు వద్ద మిషన్ భగీరథ పైపులైన్ భగీరథ అధికారులు సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది, రైల్వే అధికారుల సమక్షంలో సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గోవిందాపురం ఏ గ్రామ సర్పంచ్ బాగం శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఎఇ చైతన్య, సిబ్బంది, రైల్వే అధికారులు, విద్యుత్ సిబ్బంది క్రాంతి సురేష్, పంచాయతీ సిబ్బంది ధారా సురేష్ , రాములు పాల్గొన్నారు.

# పత్తికొనుగోళ్ళలో రైతుకు అన్యాయం చేయకండి

## -సిసిఐ బయ్యర్‌తో కాంగ్రెస్‌నాయకులు

మధిర,డిసెంబర్13(ప్రభాతవార్త

మధిర ప్రాంత రైతాంగానికి మేలు జరిగే విధంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా కొనుగోళ్ళు చేస్తున్న పత్తికి సంబంధించి తరుగుల పేరుతో రైతులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్‌పార్టీకి చెందిన నాయకులు ఆరోపించారు. బుధవారం మధిర మండల పరిధిలోని కనకదుర్గ జిన్నింగ్‌మిల్‌లో సిసిఐ ద్వారా కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. రైతులు తీసుకువస్తున్న పత్తికి సంబంధించి సిసిఐ నిబంధనల మేరకు మద్దతుధరను కల్పించాలని, తేమశాతం ఎక్కువగా ఉన్నదన్న కారణంతో ఇష్టారీతిన క్వింటాకు 4నుండి 6కిలోల పత్తిని తరుగు కింద తీసుకుంటున్నారన్న రైతుల



ఫిర్యాదు మేరకు పలు అంశాలపై బయ్యర్ శ్రీనివాసరావును ప్రశ్నించారు. కాటావేసిన పత్తికి పాసింగ్ చేస్తున్న క్రమంలో ఇస్తున్న బిల్లులలకు తేడాలకు సంబంధించి వివరాలు అడిగారు. కేవలం తేమశాతం విషయమై స్పష్టతతో మాత్రమే కొనుగోలును చేపట్టాలని, మద్దతుధరను రైతులకు అందచేయాలని, తూకాలలో మోసాలను అరికట్టాలని నాయకులు బయ్యర్‌ను కోరారు. అయితే నిబంధనల మేరకు మాత్రమే పత్తికొనుగోళ్ళను చేపడుతున్నామని, రైతుద్వారా వచ్చే ఎటువంటిపత్తినైనా తగిన రీతిలో ధరను వర్తింపచేస్తున్నామన్నారు. కొంతమంది దళారులు రైతులనుండి తక్కువధరలకు కొనుగోలు చేసి దానిని అమ్మేందుకు యత్నిస్తున్నారని, ఇలాంటివారిని ప్రోత్స హించవద్దని నాయకులను బయ్యర్ కోరారు. రైతుల నుండి వచ్చే పత్తిని కాటావేసిన తరువాత తరుగు తీయడం వంటి అంశాలు పారదర్శకంగానే ఉన్నాయని, ఆన్‌లైన్‌లో రైతులు వాటిని పరిశీలించుకోవచ్చునని తెలిపారు. దెందుకూరు సొసైటీఅధ్యక్షుడు కోటవెంకటకృష్ణ, సర్పంచ్ విజయశాంతి,మండల నాయకులు దారాబాలరాజు, నిడమానూరు వంశీ, బాజీ, బోడేపూడి గోపి, అద్దంకిరవి పలువురు రైతులున్నారు.

## గౌరీపాడ్యమి ప్రత్యేక పూజలు



మధిర,డిసెంబర్13(ప్రభాతవార్త

కార్తీకమాసం సంపూర్తి అయిన సందర్భంగా పాడ్యమి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మధిరలోని శ్రీమహామృత్యుంజయస్వామి ఆలయంలో వేకువజామున స్వామివారి ఆలయం ఎదుట దీపారాధనలు, సాయంత్రం లక్ష్మీదేవికి కుంకుమపూజలను మహిళలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు రాయప్రోలు వెంకటసత్యనారాయణశర్మ చే వేదమంత్రోచ్ఛరణతో ఈప్రక్రియలను వైదిక ఆచారాలకు అనుగుణంగా నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదవితరణను భక్తుల తోడ్పాటుతో చేపట్టారు.

## మెడికల్ కళాశాలకు శరీరదానం

మధిర,డిసెంబర్13(ప్రభాతవార్త

మరణానంతరం తన శరీరాన్ని ఖమ్మంలోని మమతా మెడికల్ కళాశాలకు దానంగా ఇచ్చేవిధంగా అవసరమైన పత్రాలను మధిర పట్టణానికి చెందిన ఆర్టీసి కండక్టర్,ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నామాలపద్మావతి బుధవారం అందచేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తను చనిపోయిన తరువాత తన శరీరం మట్టిపాలుకాకుండా భవిష్యత్‌తరాలకు వైద్యసేవలందించే వైద్యవిద్యార్థులకు పరిశోధనకు ఉపయోగపడాలన్న ఆలోచనతో దానం చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్లరజిత, జల్లాశ్రీనివాసరావు,డా.ఉదయ్,డా.కల్పన దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



## కృష్ణాపురం వాసికి ఉత్తమసైంటిస్ట్ అవార్డు




మధిర,డిసెంబర్13(ప్రభాతవార్త

మధిర మండలం కృష్ణాపురం గ్రామానికి చెందిన డా.గుజ్జుగాంధీ కాలికట్ యూనివర్సిటీనుండి ఉత్తమసైంటిస్ట్ అవార్డును అందుకున్నారు. బుధవారం కేరళరాష్ట్రంలోని యూనివర్సిటీ క్యాంపస్‌లో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఈయనకు ఈపురస్కారాన్ని అందచేసారు. మలేరియా వ్యాధిపై ఈయన చేసిన పరిశోధనాత్మక అంశాలకు గాను 'అవుట్‌స్టాండింగ్ రీసెర్చ్ ఇన్ మలేరియా మెడికల్ ఎంటోమాలజీ-2023 ఇండియా' ద్వారా ఈఅవార్డును అందుకున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వైద్యరంగంలో ఉన్నతస్థాయికి ఎదిగడం, అవార్డు నందుకోవడం పట్ల గ్రామస్తులు,కుటుంబసభ్యులు అభినందనలు తెలిపారు.

## విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం



చింతకాని,డిసెంబర్ 13, (ప్రభాతవార్త :

మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం విజయవంతమైన ఫిజియోథెరపీ వైద్య శిబిరం చింతకాని మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గల దివ్యాంగ బాల బాలికల భవిత కేంద్రంలో చిన్నారుల ఉచిత ఫిజియోథెరపీ వైద్య శిబిరం బుధవారం విజయవంతం అయింది మండల పరిధిలోని ప్రత్యేక అవసరాలు గల ( 0-18) 18 సంవత్సరాల లోపు వయసు కలిగిన శారీరక దివ్యాంగ చిన్నారులకు, పుట్టుకతో శరీర వైకల్యం గల నడవడంలోనూ, శరీరంలోని కండరాల మధ్య సరియైన సమన్వయం లేకపోవడం వల్ల,తన పనులు తాను చేసుకోవడంలో ఇబ్బంది పడే చిన్నారులకు, మండల విద్యాశాఖ అధికారి మోదుగు శాంసన్ గారి పర్యవేక్షణలో ఉచితంగా, ఫిజియోథెరపీ సేవలు అందించడం జరిగిందన్నారు తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ వారి సహాయ సహకారంతో గ్రామంలోని హై స్కూల్ ప్రాంగణం లోని భవిత కేంద్రంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రత్యేక అవసరాలు గల బాల బాలికలు వారి తల్లిదండ్రులతో హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపీ డాక్టర్ జీ. వసంత, మండల దివ్యాంగ చిన్నారుల సమన్వయకర్తలు, కవికొండల శ్రీనివాస్ కృష్ణారావు, ఐ ఈ ఆర్ పి, భూక్యాదస్లీ, కేర్ గివర్, ఏ, లలిత కుమారి, అంగన్వాడి ఆయా లచ్చమ్మ పాల్గొన్నారు.




## హక్కులు సాధించి పెట్టాం

### -మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



సింగరేణి కార్మిక వర్గం తరుపున పోరాడే యూనియన్ ఏఐటీయూసీ మాత్రమే అని అనేక పోరాటాలు చేసి హక్కులు సాధించి పెట్టామని మణుగూరు ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఓసీ ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సెంటిమెంట్‌తో గెలిచిన టీబీజీకేఎస్ కార్మికుల ఆశలు అడియాశలు చేసిందన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో రాంనర్సయ్య, సురేందర్, సందీప్, శ్రీనివాస్, రవికుమార్, సాయిప్రకాష్ చారి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



మణుగూరు పట్టణంలోని శ్రీవిద్య, కృష్ణవేణి జూనియర్ కళాశాలలో మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం సైబర్ క్రైమ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఆడపిల్లలు కూడా సోషల్ మీడియా వినియోగంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అన్‌వాంటెడ్ మెసేజ్, లింకులు ఓపెన్ చేయరాదని అన్నారు. మీము బ్యాంకు వాళ్లము అంటూ మీ బ్యాంకు డిటేల్స్ అడిగితే ఎట్టిపరిస్థితుల్లో సమాచారం ఇవ్వవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పై బి.జ్యోతి, కరస్పాండెంట్ పుచ్చకాయల శంకర్, ప్రిన్సిపాల్ పి.నాగేశ్వరరావు, డైరెక్టర్ సారంగపాణి, కానిస్టేబుళ్ల కన్నయ్యదొర, పుల్లమ్మదాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం వర్తింప జేయాలి

### -భద్రాచలం ఐటీడీఏ పీవోకు మాజీ జెడ్పీటీసీ దుర్గ వినతి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



మణుగూరు మున్సిపాలిటీలోని గిరిజనులకు ఉపాధి హామీ పథకం వర్తింప జేయాలని, మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీగా మార్చాలని కోరుతూ మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ బుధవారం భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని గిరిజన గ్రామాల్లోని ప్రజలు ఉపాధి హామీ పథకం పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

## విజయభాస్కర్‌రెడ్డికి ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



మణుగూరు మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిని బుధవారం శ్రీ భార్గవ్ ఆటో మొబైల్స్ హీరో షో రూం నందు మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్ము వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సంక్షేమ సమాఖ్య కమిటీ సభ్యులు, పలువురు వ్యాపారులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విజయభాస్కర్‌రెడ్డిని ప్రత్యేకంగా సానికొమ్ము వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గజ మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సాంబిరెడ్డి, గణేష్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గాయం అవినాష్‌రెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, సామా శ్రీనివాసరెడ్డి, మౌనికా వెంకట్‌రెడ్డి, బడ్డం శ్రీనివాసరెడ్డి, రాఘవరెడ్డి, సామాశ్రీనివాసరెడ్డి (రైస్‌మిలు) రామిరెడ్డి, కొండారెడ్డి, అశోక్, బంకు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన మైత్రి గ్రూప్స్ అధినేత వెంకట్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును మణుగూరులోని తన స్వగృహంలో బుధవారం మైత్రి గ్రూప్స్ అధినేత సానికొమ్ము వెంకట్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రెడ్డి సంక్షేమ సమాఖ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ లక్ష్యం

### -మణుగూరు ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*

సింగరేణి ఉద్యోగుల శ్రేయస్సే టీబీజీకేఎస్ లక్ష్యం అని ఆ యూనియన్ మణుగూరు ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ వి.ప్రభాకర్‌రావు అన్నారు. ఆయన బుధవారం పీకే ఓసీ-4 గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. జాతీయ కార్మిక సంఘాలు పోగొట్టిన హక్కులను తిగిరి సాధించామని అన్నారు. ఎన్నికల సమయంలో హడావిడి తప్ప జాతీయ సంఘాలు సింగరేణి ఉద్యోగులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. స్వరాష్ట్రంలో యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొరవతో ఎక్కడా లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగులకు అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు నూతన హక్కులు సాధించామన్నారు. ఈ నెల 27న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో బాణం గుర్తుకు ఓటు వేసి టీబీజీకేఎస్‌ను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య, వర్మ, బానోతు కృష్ణ, ఈసం శ్రీను, ఫిట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన ఆపరేటర్లు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్లు బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి ఈపి ఆపరేటర్ల సూటబుల్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈపీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి జీఎంను కలిసిన ఫుట్‌బాల్ క్రీడాకారుడు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



ఇటీవల అండర్-16 ఫుట్‌బాల్ జూనియర్ నేషనల్ స్కూల్ గేమ్స్, స్టేట్ మీట్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధిగా ఎంపికైన మణుగూరు మండలానికి చెందిన పి.సిద్ది విఘ్నేశ్వర్ బుధవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకంగా సిద్ది విఘ్నేశ్వర్‌కు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేసి అభినందించారు. ఈ నెల 27న అండమాన్ నికోబార్ దీవుల్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో సిద్ది విఘ్నేశ్వర్ పాల్గొననున్నట్లు తెలిపారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన సీఐటీయూ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారినికి కృషి చేయాలని కోరుతూ పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు బి.మధు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్దల శ్రీను, ఉప్పుతల నర్సింహారావు, సత్రపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ చైర్మన్‌ను సన్మానించిన ప్రజా ప్రతినిధులు

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:*

జిల్లా పరిషత్ చైర్మన్‌గా కంచర్ల చంద్రశేఖర్‌రావు పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల ప్రజా ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ భూక్యా సోనా ఆధ్వర్యంలో ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, కో ఆప్షన్ మెంబర్‌జక్కుల సుందర్‌రావు, అనిశెట్టిపల్లి ఎంపీటీసీ నూనావత్ గోవిందు, సర్పంచులు తాటి పద్మ, భూక్యా పద్మ, లగడపాటి రమేష్‌చంద్, శేషాద్రి వినోద్, తిరుమలేష్‌లు పాల్గొన్నారు.

## అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

### -ఇచ్చిన హామీలు నెరవేర్చుతాం

### -రాష్ట్ర ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ సీ.త్యాగరాజన్

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :*

సింగరేణి ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ సీ.త్యాగరాజన్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా పీకే ఓసీ-2లో జరిగిన గేట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామని ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. ప్రతి సమస్యపైన సింగరేణి కార్మికుల, ఉద్యోగుల పక్షాన నిలబడతామని అన్ని హక్కులు సాధిస్తామని అన్నారు. తొలుత ఈపీ ఆపరేటర్ల సమస్య పరిష్కరించాలని కోరుతూ ఏరియా ఆపరేటర్స్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్, గట్టయ్య, కృష్ణంరాజు, రాజలింగు, సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, నామా వెంకటేశ్వరరావు, జే.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**జూలూరుపాడు, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):** మండల పరిధిలోని బేతాళపాడు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొడ్డు కృష్ణయ్యను బుధవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పరామర్శించారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం సందర్భంగా హైదరాబాద్ వెళ్లిన ఆయన అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం బేతాలపాడు స్వగృహానికి వచ్చారు. సమాచారం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే వెళ్లి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట మంగీలాల్ నాయక్, కొదుమూరి కోటేశ్వరరావు, అల్లాడి నరసింహారావు, లేళ్ల గోపాలరెడ్డి, లాలు నాయక్, పూర్ణకంటి నాగేశ్వరరావు, ధర్మానాయక్, అచ్చయ్య పాల్గొన్నారు.




## రాంబయమ్మ మృతికి మదన్‌లాల్ సంతాపం

**జూలూరుపాడు, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):**



మండలంలోని వెంగన్నపాలెం బీఆర్ఎస్ పార్టీ నాయకుడు దుద్దుకూరి నాగేశ్వరరావు మాతృమూర్తి దుద్దుకూరి రాంబాయమ్మ కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. యల్లంకి సత్యనారాయణ, ఎదలపల్లి వీరభద్రం, మూడ్ చిట్టిబాబు, పోల్‌దాస్ కృష్ణమూర్తి, చావలమదుగు రాంమూర్తి, మోదుగు రామకృష్ణ, నిమ్మలూరి కనకయ్య, దరావత్ కిరణ్, లకావత్ గోపాల్, సర్పంచ్ భోజ్యాలాల్, యల్లంకి సత్యనారాయణ, సాయిన్ని లక్ష్మణ్‌రావు, వాంకుడోత్ వెంకన్న, భూక్యా హనుమంతరావు, బానోత్ హరిలాల్, తాళ్లూరి రామారావు, నవీన్, బానోత్ భిక్కు, మాలోత్ నరసింహారావులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రముఖులు

**- ప్రగాఢ సంతాపం తెలిపిన వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**జూలూరుపాడు, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):** వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూధన్‌రావు మాతృమూర్తి రాంబాయమ్మ, పడమటి నర్సాపురం గ్రామానికి చెందిన కూరపాటి లక్ష్మయ్యలు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న పలువురు వెంటనే వారి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రాంబయమ్మకు నివాళులర్పించిన వారిలో లేళ్ల వెంకటరెడ్డి, రాజశేఖర్, వెంకటేశ్వరరావు, బానోత్ విజయబాయి, మంగీలాల్,రాంబాబు, సుమంత్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కొత్తగూడెం, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):** విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించాలని, గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ లైన్ల మరమ్మతులు కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ హేమచంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు. రామవరం, చిట్టిరామవరం, 2 ఇంక్లైన్, గరిమెళ్లపాడు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం

**-పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు**

**ములకలపల్లి, డిసెంబర్ 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో రామాలయంలో అయ్యప్పల ఇరుముడి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పాల్గొని పూజలు నిర్వహించి అనంతరం అయ్యప్ప దీక్షాపరుల నుంచి ఆశీస్సులు అందుకున్నారు. 41 రోజుల పాటు అయ్యప్ప దీక్ష తీసుకుని దీక్ష అనంతరం ఇరుముడిని గురుస్వాములచే కట్టించుకుని శబరిమలకు ప్రత్యేక వాహనాల్లో దీక్షావరులు పయనమయ్యారు. ఇరుముడిలో అయ్యప్పదీక్షావరుల శరణుఘోష, గేయాలు ఆలపించడంతో ఆలయం మారుమోగిపోయింది. ఈ కార్యక్రమంలో ఇనుగంటి రాము, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి, బాల అప్పారావు, గాదెగోని వెంకటేష్, అయ్యప్పభక్తులు పాల్గొన్నారు.



## టీబీజీకేఎస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- ఏరియా వర్క్‌షాప్‌లో ఎండీ రజాక్ ప్రచారం**


**కొత్తగూడెం, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):**



తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గెలుపే లక్ష్యంగా ఏరియా వర్క్‌షాప్‌లో కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సింగరేణికి శ్రీరామరక్ష టీబీజీకేఎస్ అని, సింగరేణి ప్రైవేటీకరణ కాకుండా ప్రభుత్వ రంగ సంస్థగా ఉండాలంటే ఏకైక మార్గం బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థ టీబీజీకేఎస్‌ని గెలిపించాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కారుణ్య నియామకాలు చేపట్టి యువకులకు సింగరేణిలో ఉద్యోగం రావడంతో చాలా కుటుంబాలు సంతోషంగా ఉన్నాయన్నారు. సింగరేణిలో నూతన ఎక్స్‌టర్నల్ ఉద్యోగాలు, తెలంగాణ ఇంక్రిమెంట్, గృహ రుణం పది లక్షలపై వడ్డీ చెల్లింపు, ఉచిత కరెంట్ ఉచిత ఏసీ సౌకర్యం, పదిరెట్లు మ్యాచింగ్ గ్రాంట్, ఉన్నత చదువుల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్, అంబేద్కర్ జయంతి సెలవు దినం తదితర వాటిని సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సత్తార్‌పాషా, నాగమోహన్, యాకూబుద్దీన్, సముద్రాల శ్రీనివాస్, శ్రీమాన్ నారాయణ, పీఆర్‌సీరెడ్డిలు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణ కోసం సీఐటీయూని గెలిపించండి

**కొత్తగూడెం, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):**



సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం సీఐటీయూని గెలిపించాలని, ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేయాలని సీఐటీయూ సీనియర్ నాయకులు జి.రాజారావు పిలుపునిచ్చారు. సింగరేణిలో బొగ్గుబావుల వద్ద సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పిట్ మీటింగ్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీటింగ్‌లో సీఐటీయూ సీనియర్ నాయకులు రాజారావు మాట్లాడుతూ... సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, సీఐటీయూ యూనియన్‌ని గెలిపించాలని, సింగరేణి ప్రైవేట్‌పరం చేస్తున్న యూనియన్లను ఓడించేందుకు ప్రతీ కార్మికుడు సిద్ధంగా ఉండాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం, సొంతింటి కల కోసం, సింగరేణిలో జరుగుతున్న అవినీతి, కార్యకలాపాలని అరికట్టేందుకోసం కృషి చేస్తున్న కార్మికులను కోరారు. సీఐటీయూ నాయకులు విజయగిరి శ్రీనివాస్, వై.వెంకటేశ్వరరావు, రమేష్‌బాబు, నాజర్, వీరన్న, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, వీరభద్రం, చరణ్‌లు పాల్గొన్నారు.

## తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న కుటుంబానికి ఎస్‌జీఎఫ్ సహాయం

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):**



మున్సిపాలిటీ పరిధిలోని కూలీలైన్ మసీద్ ఏరియాలో నివాసం ఉంటున్న మహ్మద్ అబ్దుల్ సమద్ (వసీమ్) తోపుడు బండిపై అరటిపండ్లు అమ్ముకుంటూ జీవించేవాడు. అనుకోకుండా అతని ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని మంచం పట్టాడు. గుండె, కిడ్నీ, లివర్ సమస్యలతో బాధపడుతున్నాడు. భార్య, ముగ్గురు సంతానంతో కుటుంబ పోషణ తన వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న ఆయనకు ఇండియన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెల్లోషిప్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులతో పాటు కొంత నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, మహ్మద్ ఖాసీం, చిట్టిమల్ల బ్రహ్మం చారి, ఎస్‌జీఎఫ్ లైఫ్ మెంబర్లు అబ్దుల్ నజీర్, అహ్మద్, డింపుల్ శర్మలు పాల్గొన్నారు.

## అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు**

**పాల్వంచ, డిసెంబర్ 13 - (ప్రభాతవార్త):**



41 రోజుల పాటు కఠోర నియమాలతో చేపట్టే అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, అయ్యప్ప దేవాలయం సభ్యులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచలోని అయ్యప్పస్వామి దేవాలయంలో కొత్వాల పూజలు చేశారు. దేవాలయం కమిటీ సభ్యులు కనగాల రాంబాబు స్వామితో పాటు పలువురు స్వాములు ఇరుముడి కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ సభ్యులు బండెల శ్రీనివాస్, మేడిద సంతోష్‌గౌడ్, వేమారెడ్డి, ఎన్పీ చారీ, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, అంబేద్కర్‌లు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలం వదలడంలో మతలబ్ ఏంటి





- అరకుంట స్థలాన్ని ఎవరు చెప్తే వదిలారు
- లక్షల విలువ చేసే స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసిన పంచాయతీరాజ్ అధికారులు
- కంచే చేను మేసిన చందంగా ఎస్ఎంసీ చైర్మన్ తీరు

**చంద్రుగొండ, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**
"చంద్రుగొండ ప్రధాన సెంటర్ పక్కన జెడ్పీఎస్ఎస్ పాఠశాలకు మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.54 లక్షలు నిధులు మంజూరు కాగా పాఠశాలలో ఉన్న కొన్ని భవనాలు మరమ్మతులతో పాటు నూతనంగా కిచెన్ షెడ్డు మరుగుదొడ్లతో పాటు పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణం పనులు చేపడుతున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా కానీ పాఠశాలకు దక్షిణం వైపు ప్రహరీగోడ గతంలో కట్టిన ప్రహరీ హద్దులు వదిలి సుమారు 6 అడుగుల వెడల్పు 100 అడుగుల పొడవు ఉన్న పాఠశాల స్థలాన్ని రోడ్డుకు వదిలి లోపల కట్టడంలో మతలబ్ ఏంటని, ఎవరి లాభం కోసం దిలినట్లు తెలియాలంటే సంబంధిత అధికారులు పాఠశాలకు రావాల్సిందే అలా కాదని ముందు చూపుతో అధికారులు రోడ్డు వెడల్పు పెరిగే అవకాశం ఉందా అంటే అది కూడా కాదు... ఇది పంచాయతీ రోడ్డు దానిపై సీసీ రోడ్డు కూడా పోసి ఉన్నది అలాంటప్పుడు రోడ్డుకి స్థలాన్ని వదలాల్సిన అవకాశమే లేదు. ఒకవేళ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని రోడ్డు ఇవ్వాలన్నా గ్రామస్తులు పాఠశాల నిర్వాహకులు ఎస్ఎంసీ చైర్మన్ తీర్మానం తీసుకున్న తర్వాతనే ఆ స్థలాన్ని రోడ్డుకి వదులుతారు. లక్షల రూపాయల విలువ చేసే ఆ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అనుకూలంగా పాఠశాల స్థలాన్ని పంచాయతీరాజ్ అధికారులు వదలడంలో పెద్ద మొత్తంలో మియామియాలు చేతులు మారినట్టు బహిరంగ ఆరోపణలు వస్తున్నాయి. ఇదిలా ఉండగా పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌కు అన్ని తెలిసే జరుగుతుంది. అని తెలుస్తుంది.. అసలు విషయం ఏంటంటే ఎస్ఎంసీ చైర్మన్ ఇంటికి వెళ్లే రోడ్డు కావడం ఇందులో సారు పాత్ర కూడా ఉన్నట్లు తేటతెల్లమైంది. ఇదే విషయంపై ఎస్ఎంసీ చైర్మన్‌ను పాఠశాల స్థలాన్ని రోడ్డుకి ఎందుకు వదిలారని అడిగిన ప్రశ్నకు సమాధానం ప్రహరీ కట్టే కాంట్రాక్టర్‌కు సిమెంట్ ఇటుకలు వెళ్లే లారీ వెళ్లేందుకు వీలుగా పాఠశాల స్థలాన్ని వదిలి కట్టినట్లు తెలపడం ఆశ్చర్యానికి గురి చేసింది. అదే నిజమైన ఆ రోడ్డు వైపు దాదాపు పదుల సంఖ్యలో భవనాలు నిర్మించే ఉన్నారు. వారికి రవాణాకు అవకాశం ఉన్నప్పుడు కాంట్రాక్టర్‌కు అవకాశం లేదా అంటే కాంట్రాక్టర్‌ను ఇంతగా ఎనకేసుకొఒస్తున్నాడు. అంటే దీనిలో అధికారులతో పాటు కాంట్రాక్టర్ కూడా లాభం ఉన్నట్లు తెలుస్తుంది. విషయం తెలిసిన పాఠశాల పూర్వ విద్యార్థులు పలువురు రాజకీయ నాయకులు పాఠశాల స్థలాన్ని వదిలి కట్టిన ప్రహరీని పరిశీలించారు. వెంటనే ప్రహరీని తొలగించి పాఠశాల స్థలం వరకు ప్రహరీని నిర్మించాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం పాఠశాల చుట్టుపక్కల పరిసరాల ప్రాంతం స్థలాలు సుమారు కుంట రూ.12 నుంచి రూ.15 లక్షల వరకు ధర పలుకుతుంది. అంటే పాఠశాల వదిలేసిన స్థలం విలువ ఎంత ఉంటుందో చెప్పనక్కర్లేదు అనుకుంటా. పాఠశాల స్థలాన్ని వదిలేయడం మతలబ్‌పై మండల ప్రజలు పలు ఆరోపణలు చేస్తున్నారు. ఇవన్నీ బట్టబయలు కావాలంటే సంబంధిత ఉన్నతాధికారులు పాఠశాలను సందర్శించి పాఠశాల స్థలాన్ని కాపాడాలని అక్రమార్జనకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## 2009 విద్యాహక్కు చట్టం పటిష్టంగా అమలు చేయాలి

- బీఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ప్లకార్డులతో నిరసన
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**కొత్తగూడెం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**
విద్యాహక్కు చట్టం 2009ని పటిష్టంగా అమలు చేయాలని, విద్యాహక్కు చట్టం నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎస్సీ,ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు ఉచితంగా విద్యను అందించాలనే ఉద్దేశంతో చట్టం చేసిన విద్యాహక్కు చట్టంను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో 25 శాతం సీట్లను ఉచితంగా విద్యను అందించాలనే నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, వంగా రవిశంకర్, తాటిపాముల హరికృష్ణ పాల్గొన్నారు.

## బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేయిస్తాం

- అన్ని డిజిగ్నేషన్ల కేడర్ స్కీంలపై సమీక్ష జరిపి మెరుగైన క్యాడర్ స్కీం అమలుకు కృషి : బీఎంఎస్ నేత మాధవ్‌నాయక్

**కొత్తగూడెం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**



సింగరేణిలో ఉన్న బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేయిస్తామని, అన్ని డిజిగ్నేషన్ల కేడర్ స్కీంలపై సమీక్ష జరిపి మెరుగైన క్యాడర్ స్కీం అమలుకు కృషి చేస్తామని బీఎంఎస్ జేబీసీసీఐ మెంబర్, కార్యదర్శి పి.మాధవ్ నాయక్, పవన్‌కమార్‌లు అన్నారు. బుధవారం పీవీకే 5 కొత్తగూడెం ఏరియాలో జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కోలిండియాలో బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేసి రెండు దశాబ్దాలు గడుస్తున్న సింగరేణిలో దాన్ని కొనసాగించడం శోచనీయమని, బీఎంఎస్ గుర్తింపు సంఘం అయిన వెంటనే బదిలీ వర్కర్ డిజిగ్నేషన్‌ను రద్దు చేయించి జనరల్ మజ్దూర్‌గా నియామకాలు చేపిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 27వ తేదీన జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాగడ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొగిలిపాక రవి, లట్టి జగన్ మోహన్, టి.నరేంద్రబాబు, జీవీ కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, ఉదయ్‌కుమార్, బీమా, వీఎన్ మూర్తి, రాజమౌళి, అల్లి ప్రకాస్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటా

-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13**



అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని, పేదల సంక్షేమం కోసం పని చేస్తానని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఏ కష్టం వచ్చినా కష్టపడి పని చేసిన కార్యకర్తలు తన దగ్గరకు రావచ్చు అని అండగా నిలబడతానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎజెండానే పేద ప్రజలకు సంబం ధించినదిగా రూపొందించబడింది అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌ఏ షాబీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యచారిలు మాట్లా డుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పేదల సంక్షేమం కోసం పాటుపడాలని అన్నారు. సీపీఐ నాయకులు పినపాక నియోజకవర్గంలో ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని వారు గుర్తు చేశారు. తొలుత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును సీపీఐ పార్టీ, దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పంటనష్టపరిహారం అందేలా చర్యలు చేపట్టాలి : కొత్వాల

**పాల్వంచ, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**
ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల ఆరుగాలం పండించిన పంటలు వర్షానికి దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికారులు పంట నష్టాన్ని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపేలా చర్యలు చేపట్టాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారులతో కొత్వాల సమీక్షించారు. పాల్వంచ మండల పరిధిలో 36 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, 19 రెవెన్యూ గ్రామాలు, 6300 ఎకరాలు వరి సాగు చేశారన్నారు. ఇందులో సుమారు 2 వేల ఎకరాలు కోత కోయడం జరిగిందన్నారు. మిగతా వరిపంట దెబ్బతిన్నాయన్నారు. మండల పరిధిలోని వ్యవసాయ శాఖ అధికారులు, ఏఈవోలు స్వయంగా ఏరియాలోకి వెళ్లి నష్టాన్ని అంచనా వేశారన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏవో శంభోశంకర్, ఏఈవోలు టి.ఉదయభాను, శాంతి, అనురిక, సుజాత, సత్యం, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో యూత్ పార్లమెంట్ పోటీలు



**పాల్వంచ, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**
స్థానిక పాల్వంచలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలుర పాఠశాలలో జిల్లాలోని టీఎస్‌డబ్ల్యూఆర్ పరిధిలోని మొత్తం 8 పాఠశాల /కళాశాలలు విద్యార్థులు అన్ని యూత్ పార్లమెంట్ కాంపిటీషన్స్‌ను జిల్లాస్థాయిలో నిర్వహించారు. టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (బీ) పాల్వంచ, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (జీ) పాల్వంచ, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (జీ) భద్రాచలం, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (బీ) దమ్మపేట, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (బీ) అన్నపురెడ్డిపల్లి, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (బీ) మణుగూరు, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (జీ) ఇల్లెందు, టీఎస్‌డబ్ల్యూఆర్‌జేసీ (జీ) ములకల పల్లిలకు చెందిన పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఒక్కో పాఠశాల నుంచి 25 మంది విద్యార్థులు ఈ పటీల్లో పాల్గొన్నారు. స్పీకర్, మంత్రులు, ఇతర దేశాల సభ్యులు, న్యాయ శాఖ జస్టిస్‌లు అన్ని పాత్రల్లో విద్యార్థులు పోషించారు. ఈ కార్యక్రమంలో వీఎల్ఎన్ రత్నమాల, డాక్టర్ విజయశాంతి, డాక్టర్ పావని, కే.సిగ్మాతినా, లెక్చరర్లు పాల్గొన్నారు.

## అకౌంట్‌లో డబ్బులు మాయం

**పాల్వంచ క్రైం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:**
పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకవాగులో ఉంటున్న వి.నరేష్ కేటీపీఎస్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 2వ తేదీన తన విధులు ముగించుకొని సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటికి రాగా 12 సంవత్సరాల తన కుమారుడు తన మొబైల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతూ ఉండగా ఒక అపరిచితుడు తన నంబరనకు లింక్ పంపించాడు. అట్టి లింక్‌ను క్లిక్ చేయగా ఓటీపీ నంబర్ రాగా ఆ ఓటీపీ నంబర్‌ని ఎంటర్ చేయగా తన ఖాతాలో నుంచి రూ.40,500 మాయం అయ్యాయి. వెంటనే తను ఫ్రాడ్ జరిగిందని గ్రహించి సైబర్ క్రైంగా గురించి పోలీసులను ఆశ్రయించిఫజర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై రాఘవయ్య విచారణ చేస్తున్నారు.

# పొగబాంబుల విసిరివేత సమస్యలకు పరిష్కారం కాదు

**-సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా**

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
లోక్ సభలో ఇద్దరు వ్యక్తులు ప్రమాదం లేని పొగ సెల్సుతో ప్రవేశించడం భద్రతా వైఫల్యంతో పాటు, వారు చేసిన నినాదాలు రాజ్యాంగాన్ని రక్షించండి, నిరంకుశత్వం, నియంతృత్వం నశించాలనే నినాదాలు, జైభీమ్ అనే నినాదాలు వారి మానసిక ఆవేదనను తెలియజేస్తున్నాయని, వారి చర్య మిలిటెంట్ ఉగ్రవాద చర్య అని, ఇది సరైన విధానం కాదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. భద్రతా వైఫల్యంపై తగు విచారణ జరిపి తగు భద్రతా చర్యలు తీసుకోవాలని, అలాగే భారత పార్లమెంట్ 370 ఆర్టికల్ రద్దుతో సహా, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల ప్రవచిత మనువాద, ఫాసిస్టు చట్టాలను యదేచ్ఛగా చేసుకుంటూ పోతున్నదని



విమర్శించారు. 370 ఆర్టికల్ రద్దుపై, కాశ్మీర్‌ను రెండు ముక్కలుగా విడగొట్టిన తీర్పుపై చివరి ఆశగా ఉన్న ఉన్నత న్యాయస్థానం సైతం ప్రజాస్వామిక, ఫెడరల్ విలువలను గుర్తించలేక పోయిందని, ఆవేదన వ్యక్తం అవుతున్నాదని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఉపా లాంటి చట్టాలు, రాజద్రోహ చట్టాలు మోపి ప్రతిపక్ష, ప్రజాస్వామ్య, మైనార్టీ గొంతు లేకుండా చేసే యత్నాలు సమాజంలో అసహనాన్ని పెంచుతున్నాయని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగం రాబోతుందన్న ఆందోళన నుంచి ఇలాంటి ఘటనలు ఉత్పన్నమవుతున్నాయని, భగత్ సింగ్, భటు కేశ్వర దత్తు బ్రిటీష్ నల్ల చట్టాలకు వ్యతిరేకంగానే పార్లమెంటులో ప్రమాదరహిత పొగ బాంబులు వేశారని, నేడు అదే పద్ధతి కనిపిస్తుందని అన్నారు. ఏది ఏమైనా ఇలాంటి చర్యలు ఫాసిస్టు పాలకులకు మరిన్ని కోరలు పెరగడానికి తొడ్పదతాయని, ఇలాంటి టెర్రరిస్టు పద్దతులు సరికావని, ప్రజల, ప్రజాస్వామికవాదుల, లౌకికవాదుల, మతోన్మాద వ్యతిరేకుల ప్రజాసమీకరణ, ప్రజా ఉద్యమం ద్వారానే పాలకు ఫాసిస్టు, దురహంకార, దుర్నితీకర చట్టాలను, పద్ధతలను ఓడించగలుగుతారని అన్నారు.

# ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతుకనవుతా

**-నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకోలేనిది**

**-కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే డా.తెల్లం**

**-బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిద్దాం ... రావులపల్లి**



**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల రావులపల్లి రాంప్రసాద్ స్వగృహంలో బుధవారం సీపీఐ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన కార్యకర్తల నాయకుల సమావేశం బీఆర్ఎస్ నాయకుడు తెల్లం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ .. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ప్రజల పోఆన పోరాడే గొంతుకగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతానని అసెంబ్లీలో అవకాశం వచ్చినప్పుడెల్లా భద్రాచలం ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వాలకు విన్నవిస్తానని ప్రధానంగా సాగు, త్రాగునీరు, భద్రాచలం పట్టణ అభివృద్ధిపై దృష్టి సారించి నియోజకవర్గ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడతానని అన్నారు. గతంలో గెలిచిన శాసనసభ్యులకు నాకు ఉన్న తేడా ప్రజాక్షేత్రంలో నిరూపించుకుంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకు ఎన్నో ఏళ్ళుగా ఎర్రజెండా కింద ఉండి నా మీద నమ్మకంతో బీఆర్ఎస్ పార్టీలో చేరి విజయాన్ని అందించిన సీపీఐ మాజీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ .. ప్రజల పక్షాన ప్రతిపక్ష పాత్ర బలంగా పోషిద్దామని, భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రావాల్సిన నిధులపై ప్రభుత్వాలకు అవకాశం దొరికినప్పుడెల్లా విన్నవించుకోవాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కొరకు ప్రభుత్వానికి కొన్ని రోజులు సమయం ఇచ్చి హామీల అమలు కొరకు పోరాటం చేయాలని, పోరాటాలు మనకు ఏమీ కొత్త కావని స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రోద్భలంతో ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రజాక్షేత్రంలో ప్రజల కోసం పాటుపడాలని కార్యకర్తలను కోరారు. గతంలో నేడు ఎప్పటికి నాది ప్రజల పక్షాన పోరాటమేనని ఉద్ఘాటించారు. నా నిర్ణయానికి కట్టుబడి సీపీఐ నుండి బీఆర్ఎస్‌లో చేరి డా.తెల్లం వెంకట్రావు గెలుపు కొరకు కృషి చేసిన కార్యకర్తలందరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అకోజు సునీల్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యాలు, బీఆర్ఎస్ నాయకులు నోముల రామిరెడ్డి, బత్తుల నరసింహులు, హిమాం ఖాసీం, దొడ్డిపట్ల శివప్రసాద్, విశ్వనాథ్, బద్ది బాబి, కొంగూరి రాము, నానిపల్లి శ్రీను, అందుర్తి సతీష్,మారెడ్డి గణేష్, కొలిపాక శివ, మురాళ్ళ దానియేల ప్రదీప్, నాగరాజు, ఖాదర్, రామకృష్ణ, వింజం నాగసాయి, నానిపల్లి ప్రమోద్, జక్కం గోపి, అర్జున్, రాము, చిన్న అర్జున్, నాగమ్మ, సీత సుశీలమ్మ, గుంజ చెన్నకేశవ, గుంజ బాబు, గుంజా గురవయ్య, ఆలా సైదయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో రైతులను ఆదుకుంటాం

**-పంట నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలి**

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**



**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :**
ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని, తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులు ధైర్యంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వర్షం వలన నియోజకవర్గంలో నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. తడిసిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులెవరూ అధైర్యపడవద్దని, ఆందోళన చెందవద్దని అన్నారు. పినపాక నియోజకవర్గంలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు మేలు చేసే విధంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని ఖచ్చితంగా రైతులకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ చందా సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.






# మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి పంటకు ఎకరానికి రూ.50వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని, పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని, తడిచి మొలకెత్తిన ధాన్యాన్ని బేషరతుగా కొనుగోలు చేయాలని, గత మూడు, నాలుగు సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన నష్టానికి పెండింగ్‌లో ఉన్న నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం(ఏఐకేఎస్) ఖమ్మం జిల్లా కార్యవర్గం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐకెఎస్ జిలనఆల అధ్యక్ష, కార్యదర్శులు మలీదు నాగేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవడంతో జిల్లాలో లక్ష ఎకరాలకు పైగా వివిధ పంటలు విపరీతంగా నష్టం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేయకపోవడంతో రైతాంగంకి ప్రకృతి వైపరీత్యాల వలన జరిగే నష్టపరిహారం రావడం లేదని, కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం దీన్ని తీవ్రంగా ఆలోచించి బీమా పథకం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, కోలేటి నాగేశ్వరావు, పాశం అప్పారావు, కేళోత్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీయుసీఐ ఆలిండియా మహాసభలకు ఐఎఫ్‌టియుకు ఆహ్వానం

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టీయుసీఐ) అఖిల భారత మహాసభలు చెన్నై పట్టణంలో జరుగుతున్నాయని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.కృష్ణ, కే.సూర్యం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భావ సారూప్యత కలిగిన సోదరర కార్మిక సంఘాలను తమ మహాసభలకు సౌహార్ద ప్రతినిధులుగా రమ్మని ఆలిండియా ప్రధాన కార్యదర్శి సంజయ్ సంగ్వీ ఆహ్వానం పంపారని ఈ ఆహ్వానంపై ఐఎఫ్‌టియు రాష్ట్ర కమిటీ చర్చించి తెలంగాణ రాష్ట్ర ఐఎఫ్‌టియు ఆఫీస్ బేరర్స్ 9 మంది హాజరు కావాలని నిర్ణయించామని అన్నారు. ఐఎఫ్టఐయు రాఊష అధ్యక్షులు వి.కృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షులు ఎస్.ఎల్ పద్మ(హైదరాబాద్), ఎం.నరేందర్(నిజామాబాద్), ఎం.హన్మేష్(రంగారెడ్డి), కార్యదర్శులు కె.రాజన్న(నిర్మల్), జి.రామయ్య(ఖమ్మం), సి.వెంకటేష్(మ.నగర్) డిసెంబర్ 15, 16, 17 తేదీలలో జరిగే టీయుసీఐ మహాసభలకు హాజరు కాబోతున్నారని తెలిపారు. టీయుసీఐ మహాసభలు 250 మంది ప్రతినిధులతో జరుగుతున్నాయని, 7 మంది అంతర్జాతీయ ప్రతినిధులు 4 దేశాల నుండి హాజరు అవుతున్నారని, మరో రెండు బంగ్లాదేశ్, శ్రీలంక నుండి కూడా రావడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, భారతదేశంలోని 15 రాష్ట్రాల నుండి ప్రతినిధులు వస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఈ జాతీయ మహాసభలో దేశ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూలకషంగా చర్చించబోతున్నామని, ఈ నేపథ్యంలో జరిగే సభలను విజయవంతం చేయాలని కోరారు.




# ఆరు హామీలు అమలు చేస్తాం

## పినపాక శాసన సభ్యులు

## పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త**

ఎన్నికల మెనిఫేస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తామని నియోజకవర్గ శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలో బుధవారం తొలిసారిగా ఆయన పర్యటించారు. ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో మాట్లాడారు. అనంతరం కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా వెళ్తున్న పాయంకు మల్లారం, పాండురంగాపురం వద్ద మహిళలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మద్దులగూడెం గ్రామంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి మహోత్సవంలో పాల్గొన్నారు. జానంపేట గ్రామంలో సాయిబాబా ఆలయం వరకు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యకర్తలు డిజె పాటలకు నృత్యాలు చేశారు. సాయిబాబా ఆలయంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ తనమీద నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రతి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొరస ఆనంద్, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ముక్కు వెంకట్‌రెడ్డి, పేరం వెంకటేశ్వర్లు, బోడా ఈశ్వర్, గంగిరెడ్డి సంజీవరెడ్డి, గట్ల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సర్పంచులు కల్యాణి, ఈసం భవతి, కృష్ణం రాజు, ఉడుముల రవి, పొనుగోటి చంద్రరావు, కొమరం రాములు, వెంకటేశ్వర్లు, కిశోర్, సునీల్ పాయం అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# పోస్టల్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.**



తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం కేంద్ర పోస్టల్ సంఘాలు ప్రయత్నించినప్పటికీ ఫలించకపోవడంతో ఖమ్మం డివిజన్ పరిధిలోని ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్స్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గౌతమీనగర్‌లోని పోస్టాఫీస్ ముందు నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు తమ డిమాండ్లను వెల్లడించారు.8గంటల పనితో పెన్షన్ సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని,కమలేష్ చంద్ర సిఫార్సులను అమలు చేయాలని,గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ 5లక్షల రూపాయలకు పెంచాలని,జిడిఎస్‌తో పాటు కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని,ఇన్సెంటివ్ కమీషన్ పద్ధతిని రద్దుచేసి ప్రతిపనిని వర్క్‌లోడ్‌కు తీసుకోవాలని,సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని,బిజినెస్ టార్గెట్ పేరుతో జిడిఎస్‌లపై వేధింపులు ఆపాలని,సత్వర సేవలకై అన్ని బ్రాంచ్‌లలో లాప్‌ట్యాప్‌లు, ప్రింటర్లు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించాలని తెలిపారు.సమ్మెలో జగన్ ఆనంద్ ప్రేమకుమారి శశిధర్ పృథ్వీరాజు ఇందుమతి మహేష్ బుజ్జమ్మ నవీన్‌రెడ్డి పూజిత వంశీ వెంకటరావు శ్రీలక్ష్మి స్నేహ పాల్గొన్నారు.

# రాష్ట్ర వాలీబాల్ అండర్14 పోటీలకు ఎంపికైన మండల బాలిక

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.**



రాష్ట్ర వాలీబాల్ అండర్ 14పోటీలకు మండలపరిధిలోని మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బచ్చలకూర అనగాశ్రీ ఎంపికైనట్లు పాఠశాల పిఇటి వేదకుమారి తెలిపారు.ఇటీవల కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉమ్మడి ఖమ్మం తరుపున ఆడేందుకు ఎంపికైందని,ఈ నెల 13,14,15తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేటలో నిర్వహించే పోటీలలో పాల్గొంటుందని తెలిపారు.అనగాశ్రీ ఎంపిక పట్ల పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ పెనుబల్లి రమాదేవి,కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న ప్రధానోపాధ్యాయులు గోపీ వరప్రసాద్,పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్యే పాయంను కలసిన అంగన్‌వాడీ టీచర్లు

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును బుధవారం మణుగూరులోని ఆయన నివాసంలో మల్లెలమడుగు సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రెడ్డి అరుణ హంసవేణి శైలజ కళావతి శ్రీలత రమణ సుశీల నాగమణి సాహితి రజిత పుల్లమ్మ సుమతి రత్నకుమారి రావమ్మ సుధ సుగుణ దీప్తి లత తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో దీపాలు పూర్తిస్థాయిలో చేపట్టాలి

## మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు

**పినపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా గ్రామ పంచాయతీలో వీధి దీపాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు నవీకరించాలని మండల పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. మండల పరిధిలోని అమరారం, చెగర్శాల, అడవి రామారం, దుగినేపల్లి గ్రామాల్లో పర్యటించి స్థానిక అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న మెనూ వివరాలు అంగన్‌వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, మెనూ ప్రకారం నాణ్యత భోజనం అందించాలని, గర్భిణులకు , బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అందుతున్న సేవలపై ఆయా అంగన్‌వాడీ కార్యకర్తల సమక్షంలో లబ్ధిదారులను ఆరా తీశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ వీధుల వెంట విద్యుత్ స్థంభాలకు వీధి దీపాలను పూర్తిస్థాయిలో అమర్చాలని ఆదేశించారు. పంచాయతీలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్

**పినపాక, డిసెంబర్ 13, ప్రభాతవార్త**



మండల వ్యాప్తంగా ధాన్యం పండించిన రైతులు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. తుఫాన్ ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని సైతం కేంద్రాల్లో కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ధీరజ్ సాహును కాంగ్రెస్ పార్టీనుండి బహిష్కరించాలని బీజేపీ నిరసన

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి ఆదేశాలమేరకు భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రంగాకిరణ్ సూచనలమేరకు కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహును పార్టీనుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల నాయకులు బుధవారం మండలకేంద్రంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య మాట్లాడుతూ జార్ఖండ్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు ధీరజ్ సాహు ఇంట్లో 3.5కోట్ల రూపాయల అవినీతి సొమ్ము దొరికిందని ఆయనను పార్టీ నుండి వెంటనే బహిష్కరించాలని డిమాండ్ చేశారు.గత తొమ్మిది సంవత్సరాల బీజేపీ పాలనలో ఎలాంటి అవినీతికి తావులేకుండా సువరిపాలన కొనసాగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోనుల రాములు సోషల్ మీడియా కన్వీనర్ ఉమ్మ సుధాకర్‌రెడ్డి కల్లూరి నర్సింహారావు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫ్యాన్లు వితరణ

**అశ్వాపురం,డిసెంబర్13,ప్రభాతవార్త.**


అశ్వాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం 1992.93బ్యాచ్ పూర్వ విద్యార్థులు కొర్లకుంట శ్రీనివాసరావు తాడబోయిన వెంకటేశ్వర్లు రవికుమార్ గరికపాటి అంజన్‌రావు చిగురుపాటి తిరుమలరావు భాకజల కార్మగార విశ్రాంత ఉద్యోగి లక్ష్మీప్రసాద్ నాలుగు సీలింగ్ ఫ్యాన్లు బహూకరించారు.ఫ్యాన్లు బిగించేందుకు తాడబోయిన వెంకటేశ్వర్లు యశోద దంపతులు 1000రూపాయలు ప్రధానోపాధ్యాయురాలు యోగితావేణికి అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు శేషాచార్యులు ప్రశాంతి కుమారి జ్యోతి నాగభూషణం శేఖర్ పద్మజ కుమారి విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ నిలుస్తుంది: ఎమ్మెల్యే కోరం

**-ఐఎన్‌టీయూసీలో చేరిన**

**తెబొగకాసం నాయకులు, కార్యకర్తలు**



_ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:_ సింగరేణి ఇల్లెందు ఏరియాను కాపాడుకోవడంతోపాటు కార్మికులకు అండగా నిలుస్తామని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం ఏరియాలోని జేకే ఉపరితలగనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన కార్మికలను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణి ఇల్లెందు ఏరియాకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఇల్లెందు ఏరియా కార్మికులకు అండగా ఉండి ఇక్కడ పనిచేస్తున్న కార్మికులు ఇక్కడే పనిచేసే విధంగా ఎటువంటి బదిలీలకు తావులేకుండా చూస్తానని కార్మికులు అధైర్యపడొద్దని అన్నారు. శాసన సభ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతాల్లోని నియోజకవర్గాల్లో కార్మికులు కాంగ్రెస్‌కే పట్టం కట్టారని ఇల్లెందులో సైతం కార్మికుల అండతో భారీ మెజారిటీని ఇచ్చారన్నారు. సింగరేణిని పరిరక్షించుకునేందుకు సింగరేణి ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంద ఐఎన్‌టీయూసీని గెలిపించాలని ఫలితంగా సింగరేణి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అనుబంద తెబొగకాసం గుర్తింపు సంఘంగా కార్మికులకు ఒనగూర్చిందేమీ లేదని కేవలం పైరవీలు, అవినీతికి మాత్రమే ప్రాధాన్యమిచ్చారని ఈ విషయం కార్మికులకు సైతం తెలుసునన్నారు. లాభాల్లో ఉన్న సింగరేణిలో చివరకు కార్మికులకు వేతనాలను అందించేందుకు ఇబ్బందులు వచ్చాయంటే అది కేవలం గత ప్రభుత్వ స్వార్థప్రయోజనవాల వల్లే అన్నారు. మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పక్కనబెట్టి తమ పదవులను కాపాడుకునేందుకు తానా అంటే తందానా అన్నట్టుగా మారారని అటువంటి నాయకత్వంతో ఇల్లెందు ఏరియా కార్మికులకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఏరియాలోని కార్మికులందరికీ ఎమ్మెల్యే కోరం కనకయ్య అండగా ఉంటారని కార్మికలు ఏమాత్రం అధైర్యపడొద్దని వచ్చే 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ అనుబంద ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. సింగరేణికి పుట్టినిల్లైన ఇల్లెందుకు పూర్వవైభవం రావాలంటే ప్రస్తుత ప్రభుత్వ అనుబంద సంఘం ఐఎన్‌టీయూసీ గుర్తింపు సంఘంగా గెలుపొందాలని ఫలితంగా జిల్లాలోని ముగ్గురు మంత్రులతో బొగ్గుట్టకు పూర్వవైభవం తీసుకురావడం ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. ఈ సందర్భంగా తెబొగకాసం నుంచి పలువురు కార్మికులు ఐఎన్‌టీయూసీలో చేరగా వారికి ఎమ్మెల్యే కోరం కనకయ్య కండువాలను కప్పి సంఘంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య, శంకర్‌నాయక్, కనకరాజులను ఏరియా ఉపాధ్యక్షులు లింగాల జగన్నాథం పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ జాని, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియోల్, మహబూబ్, పులిసైదులు, పోతునూరి మాధవరావు, జె.వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నాగేశ్వర్‌రావు, రమేశ్, శ్రీను, కలవల వెంకటేశ్వర్లు, కె.శ్రీనివాస్, గంగాధర్, వీరస్వామి, లక్ష్మణ్, మక్బూల్‌జానీ, నామా నాగేశ్వర్‌రావు, లక్ష్మణ్.కె, పెరుగు వెంకటేశ్వర్లు, పొగాకు శ్రీనివాస్ పాల్గొన్నారు.

................

# లారీ ఓనర్లు ఐక్యతతో ముందుకు సాగాలి: ఎమ్మెల్యే కోరం



_ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:_ సింగరేణి ఇల్లెందు ఏరియాలోని లారీ ఓనర్లు ఐక్యతతో ముందుకు సాగినప్పుడే ఎటువంటి సమస్యలు ఉత్పన్నవం కావని అందరూ కలసికట్టుగా ఉండాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లారీ ఓనర్లలో చాలామంది పేదవారున్నారని వారి జీవిన విధానం దుర్భరంగా ఉందన్నారు. పేరుకే లారీ ఓనర్లైనప్పటికీ సరైన కిరాయిలు లేక లారీల ఫైనాన్స్‌లు కట్టుకోలేక చాలా మంది లారీలను అమ్ముకున్నారని తెలిపారు. సింగరేణి కోయగూడెం, డీబ్లాక్‌ల నుంచి లారీ రవాణాకు సంబందించి గడిచిన ఐదేళ్లలో లారీ ఓనర్లు అనేక ఇబ్బందులు పడ్డారని ఇక నుంచి అటువంటి ఇబ్బందులు ఉండవని కోయగూడెంలో దందాలు, చందాలు ఉండవని లారీ ఓనర్లందరూ ఏకతాటిపైకి వచ్చి లారీ లోడింగ్ విషయంలో సమన్యాయం పాటించాలన్నారు. లారీ ఓనర్లు ఎటువంటి భేషజాలకు పోకుండా అందరికీ సమన్యాయం జరిగేలా ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా తాను ముందుంటానని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల విషయంలోనూ నిరుపేద లారీ ఓనర్లకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఆదుకుంటామని అన్నారు. ప్రస్తుతం లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అందరికీ ఆమెదయోగ్యమైన కమిటీని వేస్తున్నామని అందరూ ఆమోదించి ముందుకు సాగాలని పేర్కొన్నారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా వి.చిట్టిబాబు, అధ్యక్షుడిగా ఎస్కే.మౌలానా, ఉపాధ్యక్షుడిగా ఎన్.శ్రీను, ప్రధాన కార్యదర్శిగా జెమిని వెంకటేశ్, సంయుక్త కార్యదర్శిగా ఎండి.ఫక్రుద్దీన్, ఆర్గనైజర్‌గా బి.రాములు, ప్రచార కార్యదర్శిగా ఎస్కే.మక్బూల్, రహీముద్దీన్, కోశాధికారిగా ఎండీ.రషీద్ కమిటీ సభ్యులుగా ఎండీ.అఖిల్, బి.సతీశ్, శానవాజ్, రాజ్‌కుమార్, సుభానీ, విజయ్, గోపాల్, పవన్, వినోద్, వెంకటేశ్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పురపాలక ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పింగళి నరేశ్, జాఫర్, శ్రీనివాస్, పెద్దినేని హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ గెలుపుతోనే ఇల్లెందు పరిరక్షణ సాధ్యం



_ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:_ సింగరేణిలో ఈ నెల 27న జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మికుల పక్షాన నిలబడి పోరాడే ఏఐటీయూసీని గెలిపిస్తేనే ఇల్లెందు ఏరియా పరిరక్షణ పూర్వవైభవం సాధ్యమవుతుందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వర్క్‌షాప్, జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘంగా సర్కారు సంఘాలను గెలిపిస్తే కార్మికుల హక్కులు కాలరాయబడుతాయని కార్మికుల సమస్యల పరిష్కారం ప్రశ్నార్థకంగా మారుతందనే విషయం తెబొగకాసంతో స్పష్టమైందన్నారు. రెండు దఫాలుగా గుర్తింపు సంఘంగా గెలిచి కారుణ్య ఉద్యోగాల పేరుతో పైరవీలను అడ్డుపెట్టుకుని కార్మికుల నుంచి రూ.లక్షలు కాజేశారని అన్నారు. సింగరేణిలో కొత్తగనులను తీసుకొస్తామని చెప్పి కాలయాపన చేస్తూ కార్మికులను మబ్యపెట్టారిన ఆరోపించారు. నూతన బొగ్గగనులను ప్రారంభించకపోగా కార్మికుల సంఖ్యను 70వేల నుంచి 37వేల వరకు కుదించారని గుర్తు చేశారు. గతంలో గుర్తింపు సంఘంగా ఎన్నికైన ఐఎన్‌టీయూసీ కార్మికుల హక్కులు యాజమాన్యం వద్ద తాకట్టుపెట్టిన విషయాన్ని సైతం గుర్తు చేశారు. ఇప్పుడు గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమను గెలిపించాలంటూ మళ్లీ వస్తున్నారని సర్కారు సంఘాలతో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని కార్మికుల సమస్యలకై ఎన్నికల్లో గెలిచినా, ఓడినా ఏఐటీయూసీ కార్మికుల పక్షానే నిలబడుతుందని పదవుల కోసం పాకులాడే కుసంస్కృతి తమకు లేదని కేవలం కార్మికుల పక్షాన ప్రశ్నించేందుకు మాత్రమే పోటీలో నిలబడుతున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె.సారయ్య, ఏరియా బ్రాంచి కార్యదర్శి ఎండీ.నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, షేక్ ముస్తఫా, టిజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు లచ్చిరామ్, మంచాల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు అజ్మీరా కిషోర్, బానోత్ బాలాజీ, వీరన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, ప్రవీణ్, షబ్బీర్, మైఖేల్, షేక్ వళి, వేణు, మంగ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.




## దర్గాలో పూజలు నిర్వహించిన మడత



_ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:_ ఇల్లెందు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మడత వెంకట్‌గౌడ్ ఉర్సు ఉత్సవాల్లో బాగంగా బుధవారం సత్యనారాయణపురం హజరత్ నాగుల్ మీరా మౌలాచాంద్ దర్గాలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యనారాయణపురం దర్గాకు దేశంలోనే ఓ ప్రత్యేక ఉందని అన్నారు. మతసామరస్యాలకు అతీతంగా దర్గాలో భక్తులు పూజలను నిర్వహించడం గొప్పవిషయమన్నారు. ప్రతి ఏటా నిర్వహించే ఉర్సు ఉత్సవాల్లో భక్తులు వేలాదిగా తరలివస్తూ పూజలు నిర్వహిస్తుంటారని అన్నారు. ఇల్లెందు ప్రజలు సుఖసంతాషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడత అభిమానులు శ్రీనివాస్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్‌గేమ్స్ జాతీయ క్రీడాకారులను అభినందించిన కలెక్టర్



_కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:_ 67వ జాతీయస్థాయి పాఠశాలల క్రీడలకు ఎంపికైన జిల్లాకు చెందిన అథ్లెటిక్స్, కరాటే క్రీడాకారులను కలెక్టర్ ప్రియాంక ఆల అభినందించారు. బుధవారం ఐడీవోసీని సమావేశ మందిరంలో వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో పాల్గొన్నారు. వేదశ్రీ, మధుప్రియ, శ్రీవిద్యదొర, ఆశశ్రీ, పల్లవి, అమ్రిన్, సంగీత, రియాజ్‌పాషా, వర్ధన్, అనీల్, ప్రేంకుమార్, సాయివరుణ్‌లు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ నెల 16 నుంచి లక్నోలోజరిగే అథ్లెటిక్స్‌లో, కరాటే జాతీయ స్థాయి పోటీల్లో ఈ నెల 15 నుంచి ఢిల్లీలో జరగనున్నాయని చెప్పారు. వ్యాయామ జిల్లా యువజన క్రీడల అధికారి కే.పరంధామరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వాహక కార్యదర్శి స్టెల్లా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గర్భిణీల నుంచి ఆరోగ్యవంతమైన చిన్నారుల జననం వరకు పర్యవేక్షణ చేయాలి

_కొత్తగూడెం, డిసెంబర్ 13 - ప్రభాతవార్త:_ గర్భిణీ నుంచి ఆరోగ్యవంతమైన చిన్నారుల జననం వరకు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అంగన్‌వాడీ సిబ్బందికి సూచించారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సేవలపై సీడీపీవోలు, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. పోషణలోప చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు నూరుశాతం బరువు ప్రక్రియ జరగాలని, ఆన్‌లైన్ ప్రక్రియలో వ్యత్యాసం ఉండటం వల్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నమోదుల్లో ఎలాంటి వ్యత్యాసాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. జిల్లాలో 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు ఉన్న చిన్నారులు 32,358 మంది, 3-6 సంవత్సరాల వయస్సు ఉన్న 27,077 మంది చిన్నారులు ఉన్నట్లు చెప్పారు. 11 ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాల్లో 7436 మంది గర్భిణీలు, 7181 మంది బాలింతలు ఆరోగ్యలక్ష్మీ ద్వారా బలవర్ధక ఆహారం అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో విజేత, అన్ని సీడీపీవోలు, ఏసీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# విస్తరిస్తున్న డ్రాగన్ ఫ్రూట్ సాగు

## ఆసక్తి చూపుతున్న రైతులు

అశ్వారావుపేట అర్బన్, ప్రభాతవార్త: కొత్త పంటలు సాగు చేయాలనే ఉత్సాహంతో రైతులు నూతన సాగు పద్దతులను అవలంభిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు రైతులు డ్రాగర్ ఫ్రూట్ సాగుపై మక్కువ చూపుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్‌కు మంచి డిమాండ్ ఉన్న నేపధ్యంలో ఈ పంట సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండల పరిధిలోని ఆసుపాక గ్రామంలో బిర్రం వెంకటేశ్వరరావు అనే రైతు దాదాపు 7 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ సాగును మొదలు పెట్టారు. ఎకరానికి 4వేల మొక్కల చొప్పున ఏడు ఎకరాలకు మొక్కలు నాటుతున్నారు. తీగ పద్దతిలో ఈ పంట సాగు ఉన్న నేపధ్యంలో ఇందు కోసం దాదాపు ఏడు అడుగుల సిమెంట్ దిమ్మెలను ఏర్పాటు చేసి వాటి మధ్య తీగలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో డ్రాగన్ ఫ్రూట్ చెట్టును దిమ్మ చుట్టూ అల్లి కిందకు జారకుండా దారంతో కట్టాల్సి ఉంటుందని రైతు చెబుతున్నారు. ఎకరానికి దాదాపు రూ.6 నుండి రూ.7లక్షల వరకూ ఖర్చు అవుతుందని రెండవ





ఏడాది నుండి పంట చేతికి వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

డ్రాగన్ ఫ్రూట్‌తో ప్రయోజనాలు:

డ్రాగన్ ఫ్రూట్‌తో అనేక లాభాలు ఉన్నాయని ఇది కాన్సర్ తదితర ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. అనే విటమిన్‌లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫైబర్ తదితర మేలు చేసే గుణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. ఒక్క డ్రాగన్ ఫ్రూట్ దాదాపు 100 కేలరీల శక్తిని అందిస్తుందని, కొవ్వును కలిగి ఉండదని, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రక్తంలో చక్కర స్థాయిని తగ్గిస్తుందని చెబుతున్నారు. ప్రస్తుతం డ్రాగన్ ఫ్రూట్ ధర మార్కెట్‌లో కిలో రూ.100 నుండి రూ.140ల వరకూ ఉంది. పంటను కోసిన తరువాత రెండు నెలల వరకూ పండు పాడు కాకుండా నిల్వ చేసుకునే వీలుంది. డ్రాగన్ ఫ్రూట్ మొక్కను సైతం విత్తనంగా మార్చి మరో మొక్కను తయారు చేయవచ్చు. పొలంలో తక్కువ స్థలంలో నర్సరీగా మార్చి సీడ్స్ పెంచవచ్చు. దాంతో ఇతరులకు సీడ్స్ అమ్మి ఆదాయం కూడా పొందవచ్చు. సేంద్రీయ ఎరువులు వాడితే పంట దిగుబడి అధికంగా వస్తుందని నిపుణులు చెబుతున్న మాట. ఈ సాగు ఒక్కసారి నాటితే దాదాపు 25 నుండి 30 ఏండ్ల వరకూ పంట సాగు అవుతుందని రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తే మరింతగా ఈ పంట సాగు చేసే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నమాట.

# ఎమ్మెల్యే జారెను సీపీఐ నాయకులు

దమ్మపేట ఏజెన్సీ, ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణను సీపీఐ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కర్‌రావు కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం భాస్కర్‌రావు మాట్లాడుతూ మీచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతాంగానికి సర్వే నిర్వహించి రైతులను ఆదుకోవాలని అలాగే దమ్మపేటలోని ప్రధాన రహదారి పశువైద్యశాల, చుట్టు పక్కల ఉన్నటువంటి షాపులు నీట మునుగుతున్నాయని సమస్య పరిష్కారంకోసం వంతెను నిర్మించాలని, అలాగే నెమలి పేటలోని 60 కుటుంబాలు 40 సంవత్సరాల క్రితం నిర్మించిన కాలనీలో ఉంటున్నారని, అవి శిథిలావస్థకు చేరుకున్నాయని, వాటి స్థానే కొత్త ఇళ్లు మంజూరు చేయించాలని కోరారు. పేరంటాల చెరువు వంతెన సరిగ్గాలేకపోవడంతో ప్రతి సంవత్సరం కట్ట తెగి చెరువుకింద సాగుచేస్తున్న రైతులు నష్టపోతున్నారని నూతన చెరువు కట్ట నిర్మించాలని ఎమ్మెల్యే జారె దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జారె ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించారని తెలిపారు. నూతన ఎమ్మెల్యేగా పధవీ బాధ్యత చేపట్టిన జారెకు సీపీఐ



నాయకులు పుష్పం గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లానాయకులు తంగెళ్లమూడి శివ కృష్ణ, మండల సహాయ కార్యదర్శి సుంకుపాక ధర్మ, ఏఐటియుసీ మండల కార్యదర్శి బెజవాడ రాము, యువజన సంఘ నాయకులు రాపోలు శివనారాయణ, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు దొంగ లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబాలకు ఆర్ధిక సహాయం



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: పొట్ట బత్తిని కృష్ణ(26) 16వ డివిజన్ అగ్రహారం కాలనీ వాస్తవ్యులు, అలాగే యలమద్ది ఈశ్వరమ్మ(50) గోళ్ళపాడు గ్రామం వారి కుటుంబాలకు ఆర్ధిక సహాయం ఒక్కొక్క కుటుంబానికి రూ.6వేలు చొప్పున రూ.12వేలు ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం వారు అందింఆచరు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నియోజకవర్గ కమిటీ, ఉద్యోగ విభాగం, విశ్రాంత ఉద్యోగ విభాగం వారు ఆర్ధిక సహకారం అందించారు. ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పద్మశాలి కుల బాంధవులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు పెండెం జనార్ధర్, విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష, కార్యదర్శులు దుస్స సత్యనారాయణ, పిల్లలమర్రి కొండల రావు, ఉద్యోగ విభాగ ప్రధాన కార్యదర్శి మోర్రం మధు, యూత్ విభాగ అధ్యక్షులు పులిపాటి సంపత్ కుమార్, పారుపల్లి సత్యనారాయణ, పెంటి వెంకటేశ్వర్లు, చిదిరాల బిక్షం, రుద్ర వెంకటేశ్వర్లు, కమర్తపూ నాగేశ్వరరావు, ఎర్రగుంట గురు లింగం, రుద్ర మధు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తన వాగ్దానాలన్నిటిని నెరవేర్చాలి



ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాలను పూర్తిగా నెరవేర్చాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా మహిళా విభాగం కన్వీనర్ పిఆర్ దేవి డిమాండ్ చేశారు. బుధవారం వేదిక జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతోనే వాగ్దానం మేరకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయం అన్నారు. అదేవిధంగా బెల్టు షాపుల ఎత్తివేతపై ఉక్కు పాదాన్ని మోపుతూ తీసుకున్న నిర్ణయం కూడా సంతోషకరమైనదేనని అన్నారు. బెల్టు షాపులపై రెవెన్యూ పోలీస్ అధికారులతో కమిటీ చేయడమే కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గుడి, బడి వంటి సున్నిత పవిత్ర ప్రదేశాలలో వైన్స్ రెస్టారెంట్ బార్ షాపులను ఏర్పాటు చేయకుండా చూడాలన్నారు. వీటితో పాటు చేసిన వాగ్దానం మేరకు సబ్సిడీ గ్యాస్ రూ.500 పథకం విషయంలో కేవైసీ ఆన్లైన్ తేదీని పొడిగించాలని, అందరికీ ఆన్లైన్ చేసుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక మహిళా సంఘం జిల్లా నాయకురాలు భూక్య ఉపేంద్ర బాయి, ఇనుపనూరి నాగలక్ష్మి, భుక్య మణి, విజయ, జ్యోతి, నాగమణి, జాన్సి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే జారెను కలిసిన ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త: అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణను తెలంగాణ ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలికపోగు కాంతారావు గండుగలపల్లిలోని ఆయన నివాసంలో బుధవారం మర్యాధ పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా జారెకు పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఎస్ నాయుకులు కొలికిపోగు ముసలయ్య, కోలేటి పకీరయ్య, గేలంకి అశోక్, కొలికిపోగు రవి, రాయల పుల్లారావు, గద్దల వెంకటరమణ, సొరకాయల సీతారాములు, కొలికిపోగు అశోక్ తదితరులున్నారు.

## బడి పిల్లల సర్వే



దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 13, ప్రభాతవార్త: విద్యాశాఖ ఆదేశానుసారం దమ్మపేట మండలంలోని అన్ని కాంప్లెక్స్‌ల పరిధిలో రీసోర్స్ పర్సన్స్ బడి బయట పిల్లలను గుర్తించే కార్యక్రమాన్ని మండలంలోని నాగులపల్లి గ్రామంలో బుధవారం సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలు మానేసిన పిల్లలను గుర్తించి వారికి అవగాహన కల్పించి ప్రబంధ్ పోర్టల్‌లో నమోదు చేసి వారిని పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సూచనలు పాటిస్తూ సర్వే నిర్వహించడం జరుగుతుంది. సర్వే కార్యక్రమంలో క్లస్టర్ రీసోర్స్ పర్సన్ పొద్య నాగేశ్వరావు, గంగులపల్లికాంప్లెక్స్, దమ్మపేట కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్ వగ్గెల వెంకటేశ్వరరావు, పి. సుహాసిని, స్రవంతి, నాగ కృష్ణ, వెంకటేష్, భానుప్రియ వరలక్ష్మి తదితరులు

## ఎమ్మెల్యే జారెను కలిసిన డిఎస్పీ



అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 13 ప్రభాతవార్త: స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణను పాల్వంచ డిఎస్పీ వెంకటేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జారె స్వగ్రామమైన గండుగులపల్లిలోని స్వగృహంలో ఆయనను కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ జారెకు మొక్కను అందజేశారు.

## అనిల్‌కుమార్‌కు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 :** ఇటీవల నాగ్‌పూర్ వెస్టర్న్ కోల్ పీల్డ్‌లోజరిగిన కోల్ ఇండియా స్థాయి క్రీడా పోటీల్లో మణుగూరు కేసీహెచ్‌పీకి చెందిన జనరల్ మజ్దూర్ కోరం అనిల్ కుమార్ 67.5 కేజీల వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం సాధించారు. బుధవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ప్రత్యేకంగా కోరం అనిల్‌కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు ఈసం కృష్ణయ్య, జి.వెంకటేశ్వర్లు, ఎస్.రమేష్, జాన్ వెస్లీ, ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# టార్గెట్ల పేరుతో జిడిఎస్ లను వేధించే పద్ధతి ఆపాలి

**పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్**

**గ్రామీణ డక్ సేవల నిరవధిక సమ్మె**

*కారేపల్లి,డిసెంబర్ 13, ప్రభాతవార్త :*



బిజినెస్ టార్గెట్ల పేరుతో జిడిఎస్ లను వేధించే పద్ధతి మానుకోవాలని పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐజి డబ్ల్యు ఎస్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు అన్నారు ఏఐజీడిఎస్యు జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు అన్నారు ఏఐజీడిఎస్యు జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం గ్రామీణ డక్ సేవ ఉద్యోగులు కారేపల్లి సబ్ ఆఫీస్ నందు సమ్మె చేపట్టారు. కారేపల్లి సబ్ ఆఫీస్ పరిధిలోని 22 పోస్ట్ ఆఫీస్ లోని గ్రామీణ డక్ సేవ ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రియాజ్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దుచేసి జిడిఎస్లు చేసే ప్రతి పనిని పని భారం లోకి తీసుకోవాలని అన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ని ఐదు లక్షల వరకు పెంచాలని అన్నారు. 8 గంటల వరకు పని, పెన్షన్తో సహా అన్ని ప్రయోజనాలను మంజూరు చేయాలని, జనవరి 2016 నుండి డి.ఆర్.సి.ఎ రేషనల్ పక్సేషన్ తో సహా కమిటీష్ చంద్రకమిటీ సానుకూల సిఫార్సుల అన్నింటిని వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేరే వరకు డక్ సేవల పనులకు అంతరాయం ఏర్పడుతుందని, తదనుగుణంగా ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, చిట్టిబాబు, కోటేశ్వరరావు, పవన్, ప్రభావతి, అంకిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పురోగతిపై శ్రద్ధ వహించాలి

**తొలి మెట్టు, ఉన్నతి, శిక్షణలపై పరిశీలన**

**రాష్ట్ర పరిశీలకులు కే రవికాంత్**

*కారేపల్లి,డిసెంబర్ 13, ప్రభాతవార్త :*





ఉపాధ్యాయులు తరగతి గదిలో బోధించే అంశాలపై విద్యార్థుల పురోగతి పై శ్రద్ధ వహించాల్సి ఉంటుందని శిక్షణ కాలంలో ఉపాధ్యాయులు పొందిన తొలి మెట్టు విద్యార్థుల ఉన్నతి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర పరిశీలకులు ఎస్సీ ఈ ఆర్టీ ప్రొఫెసర్ కేదవికాంత్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో గల కేజీబీఇఈ విద్యాలయం అందు బుధవారం విద్యార్థుల అవగాహన ఎలా ఉంది అనే విషయాన్ని సమీక్షించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు ఒకటి ఐదు తరగతులకు ఉన్నతి 6 నుండి 9 తరగతులకు ఉన్నతి పదవ తరగతి విద్యార్థులకు లక్ష్యం అంశాలపైనే పరిశీలన ఉంటుందన్నారు ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధన అందేలా ఉపాధ్యాయులు చేస్తున్న కృషికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, నాణ్యమైన బోధన అందించాలని, ప్రతి ఉపాధ్యాయులు పాఠ్యప్రణాళికను తయారు చేసుకుని బోధించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపితేనే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెరుగుతాయని సూచించారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు బోధన, అభ్యసనకు సంబంధించిన బోధనోపకరణాలు, పాఠ్యప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పదోతరగతితో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని కేజీబీవీ సిబ్బందిని కోరారు ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం, నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని, వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ప్రతీ నెలా అకడమిక్ మానిటరింగ్ జరుగుతుందన్నారు ప్రతీ టీచర్ తాను బోధించే ప్రతీ తరగతి బోధనా అంశాలను తర్వాత పీరియడ్ లో సాధన చేయించాలని సూచించారు తద్వారా అందరు పిల్లలు తరగతి వారి, విషయ వారి ఆశించిన అభ్యసన ఫలితాలు సాధిస్తారన్నారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ ప్రభాకర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి జయరాజ్. జిల్లా రిసోర్స్ పర్సన్ జయరాజ్ రాజశేఖర్ మండల సిబ్బంది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీపై మర్రి చెట్టు- శిథిలావస్థలో కాంప్లెక్స్ గదులు

*కారేపల్లి,డిసెంబర్ 13, ప్రభాతవార్త :*





సహజంగా మనం చెట్లను నేలపైనే నాటి ప్రతి రోజు వాటికి నీరు పోస్తూ క్రమక్రమంగా చెట్ల ఎదుగుదలను గమనిస్తూ ఉంటాం సింగరేణి మండలం మాదారం గ్రామంలో రామాలయం ఎదురుగా ఏపుగా ఎదుగుతున్న మర్రి చెట్టును చూడవచ్చు సాపులో చిన్న మొక్కగా ఎదుగుతూ నేడు పెద్ద వృక్షంగా మారుతుంది చూడటానికి ప్రక్కనే నేల నుండి పైకి ఎదుగుతున్నట్లుగా చెట్టు కనబతుంది కానీ వాస్తవానికి స్లాబ్ లో నుండి చెట్టు ఆకులతో కనబడుతుంది. ఆ ప్రాంతంలో చూడటానికి అందంగా కనబడుతున్న గ్రామపం చా యతీ నిర్లక్ష్యం స్పష్టంగా అర్థమవుతుంది లక్షలాది రూపాయల వ్యయంతో గ్రామపంచా యతీ కాంప్లెక్సులు ఏర్పాటు చేసి పంచాయితీ ఆదాయాన్ని సమకూర్చే క్రమంలో ప్రభుత్వాలు పనిచేస్తుంటే పంచాయతీల నిర్వహణ ఎలా ఉందో మర్రి చెట్టును పరి శీలిస్తే అర్థమవుతుంది నేడు గ్రావపంచాయతీ కాంప్లెక్సకు ఏర్పాటు చేసిన గదులు స్లాబులు ఊడిపోయి శిథిలావస్థకు చేరుకుంటుంది ప్రారంభంలోనే గ్రావపంచాయతీ నిధులతో మరమ్మత్తులు చేసి ఉంటే ప్రభుత్వానికి నష్టం చేకూరే అవకాశాలు తక్కువగా ఉంటుంది ఇప్పటికైనా గ్రామపంచాయతీ శిథిలావస్థకు చేరుకున్న పంచాయతీ కాంప్లెక్స్ గదులకు మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కలెక్టర్‌ను కలసిన ఎమ్మెల్యే మురళినాయక్

*మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త*

ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన డాక్టర్ భూక్య మురళినాయక్ బుధవారం జిల్లా కలెక్టర్ శశాంకను కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.




## మద్దతు ధరతోనే పత్తి కొనుగోలు



*కారేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతోనే కారేపల్లి మండల కేంద్రంలోని సీసీ ఐ కేంద్రం ద్వారా రైతుల నుండి పత్తి కొనుగోలు చేస్తున్నట్లు ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ నరేష్ కుమార్



తెలిపారు. బుధవారం సీసీ ఐ కేంద్రానికి తరలివచ్చిన పత్తిని స్థానిక సీసీఐ బేయర్‌తో కలిసి పాసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు కారేపల్లి సీసీఐ కేంద్రం ద్వారా 663 మంది రైతుల నుండి, 15 వేల క్వింటాల పత్తిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా ప్రతి రోజు రైతులు సమక్షంలో వే బ్రిడ్జిని ని తనికి చేసి కొనుగోళ్ల ప్రారంభించారు పలువురు రైతులు మాట్లాడుతూ కారేపల్లి సీసీ ఐ కేంద్రంలో రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎన్. వెంకటేశ్వర్లు సూపర్వైజర్ రవి రంజిత్ సదా లక్ష్మయ్య, మధు సిబ్బంది పాల్గొన్నారు.

## పామాయిల్ తోటల్లో అంతర్ పంట సబ్సిడీ వెంటనే విడుదల చేయాలి



*కొణిజర్ల,డిసెంబర్13,ప్రభాతవార్త:*

పామాయిల్ తోటల్లో సాగు చేసే వివిధ రకాల పంటలకు ప్రభుత్వం ఇచ్చే అంతర్ పంట సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఉద్యానశాఖ అధికారి అనసూయకి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉద్యానశాఖ అధికారి అనసూయను బుధవారం తెలంగాణ రైతు సంఘం బృందం కలిసి పామాయిల్ రైతులు సమసనయలు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పది వేల ఎకరాల్లో విస్తీర్ణంలో సాగు చేసిన పామాయిల్ రైతులకు అంతర్ పంట సబ్సిడీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం పామాయిల్ సాగు ప్రోత్సాహం ఇస్తూ కనీస మద్దతు ధర రూ.18వేలు నిర్ణయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, షేక్ మీరా, పామాయిల్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చింతనిప్పు చలపతిరావు, పామాయిల్ రైతులు సంక్రాంతి నర్సయ్య, దొండపాటి నాగేశ్వరరావు, రాధాకృష్ణ, పాషా, తాళ్ళపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## చల్లా రంగయ్యకు నివాళుల వెల్లువ



తల్లాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త
ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన తల్లాడ మాజీ ఎంపిపి చల్లా



రంగయ్యకు నివాళులు వెల్లువెత్తాయి. బుధవారం తల్లాడ జట్పీటిసి దిరిశాల ప్రమీల, అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ళ మమత తదితరులు రంగయ్య కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు దిరిశాల దాసూరావు, చల్లా నాగులు, యల్లంకి వెంకటయ్య, మారెళ్ళ మల్లిఖార్జునరావు, తాళ్ళ జోసెఫ్, గుమ్మా వలరాజు తదితరులున్నారు.

## విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, ప్లేట్లు వితరణ



తల్లాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త
తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని పిఎస్. నారాయణపురం నందు విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మధ్యాహ్నం పిల్లలు భోజనం చేయడానికి ప్లేట్లు, గ్లాసులు కొరతగా ఉన్న కారణంగా జాని మాస్టర్ ఆర్థిక సహాయంతో వీటిని తల్లాడ లయన్స్ క్లబ్ తరపున వితరణ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరి కర్నాటి లక్ష్మారెడ్డి, లయన్ మిత్రులు డిసి మిట్టపల్లి నరసింహారావు, వేమిరెడ్డి నాగార్జునరెడ్డి, టీచర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తల్లాడ మండలంలో ట్రైనీ కలెక్టర్ పర్యటన

తల్లాడ, డిసెంబర్ 13, ప్రభాతవార్త



15 రోజుల పాటు శిక్షణ నిమిత్తం వచ్చిన ట్రైనీ కలెక్టర్ మయాంకర్ సింగ్ బుధవారం తల్లాడ మండలంలో అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. శిక్షణలో భాగంగా 15 రోజుల పాటు తల్లాడ ఎంపిడిఓగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు.



ముందుగా రెడ్డిగూడెం గ్రామ పంచాయితీలో పంచాయితీ రికార్డులను పరిశీలించి, పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. అలాగే తల్లాడలోని పల్లె ప్రకృతి వనం, క్రిమిటోరియంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎఈ అశోక్, తల్లాడ ఈఓ. వై. సువర్ణ ఉమ, పంచాయితీ కార్యదర్శులు నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి సేవలను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయాలి



కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త
ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు అన్నింటిని ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయాలని వైద్యులు నవ్యకాంత్, ఆశ, ఎఎన్ఎంలను కోరారు. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు నవ్యకాంత్ ఆధ్వర్యంలో చెన్నూరులోని ప్రభుత్వ వైద్యశాలలో తబస్సుమ్ ఎఎన్ఎం, ఆశాలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైబడిన వారందరూ బిపి, షుగర్ పరీక్షలు చేయించి, గర్భిణీ స్త్రీలు ప్రతి వారం పరీక్షలు చేయించి, క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, మందులను అందించే విధంగా కృషిచేయాలని కోరారు. చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు సమయానుకూలంగా అందించి, బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రేవతి, పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాగమయిను కలిసిన లోకవరం కాంగ్రెస్ నాయకులు



కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త
మండల పరిధిలోని లోకవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు వెంకటరెడ్డి, కళ్యాణపు వెంకటేశ్వరరావు, అద్దంకి భాస్కరరావు, అద్దంకి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, అమృతపల్లి నాగేశ్వరరావు, దొడ్డా నాగరాజు తదితరులు ఉన్నారు.

### యాసంగి రైతుబంధు పథకానికి దరఖాస్తు చేసుకోండి

కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త
కల్లూరు మండలంలో కొత్తగా పాస్ పుస్తకాలు వచ్చిన వారు, ఆన్‌లైన్ ధరణిలో డిఎస్ అయిన వారు ఒక్కసారి కూడా రైతుబంధుకు దరఖాస్తు చేసుకోని వారు ఎవరైనా ఉంటే 2023-2024 సంవత్సరానికి గాను యాసంగి రైతుబంధు పథకానికి సంబంధిత ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణాధికారి కె. నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతుబంధు దరఖాస్తు ఫారం, భూమి పాస్‌బుక్ జిరాక్స్ లేదా భూమి పాస్‌బుక్ జిరాక్స్, తహశీల్దార్ డిజిటల్ సంతకం అయిన డిఎస్ పేపర్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్‌లను దరఖాస్తుతో పాటు సమర్పించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఎమ్మెల్యేని కలిసిన టియుడబ్ల్యూజే నాయకులు



సత్తుపల్లి,డిసెంబర్ 13,ప్రభాతవార్త:
సత్తుపల్లి నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన డా. మట్టా రాఘుమయి దయానంద్‌ను క్యాంపు కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. భవిష్యత్‌లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వారు ఆమెను కోరారు. ఆమెను కలిసిన వారిలో టియుడబ్ల్యూజే డివిజన్ అధ్యక్షులు జె. రాజేష్‌రెడ్డి, ఆ సంఘం జిల్లాకోశాధికారి తోట కిరణ్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు బి. సురేష్, ఆ సంఘం నాయకులు వి. రామారావు, పి. శ్రీనివాస్, బి. ఉమా మహేశ్వరరావు, బటర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




## గుత్తి కోయల సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే రాగమయి



పెనుబల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త
మండల పరిధిలోని చాకలి చౌడారం గ్రామంలో నివశిస్తున్న గుత్తి కోయల కుటుంబాలను బుధవారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు కలుసుకుని వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే అధునాతన నూతన అభివృద్ధి జీవితంలో నడుస్తున్న రోజుల్లో కూడా నేటికీ కనీసం త్రాగునీరు, ఇంటికి కరెంట్, రోడ్డు సదుపాయం లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ, కనీస సౌకర్యాల్లేక చీకటి జీవితాలు గడుపుతున్న ఆదివాసీ కుటుంబాల బాధలను అడిగి తెలుసుకున్నారు. గుత్తికోయల కుటుంబాలకు రేషన్ కార్డులు, ఆధార్‌కార్డులు, ఓటు హక్కు ఇచ్చిన గత ప్రభుత్వాలు వారికి మాత్రం కనీస మానవ జీవిత సౌకర్యాలు మాత్రం అందించలేదని తెలుసుకున్న ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో అందరం కలిసి వారి కుటుంబాలకు అండగా ఉందామని తెలిపారు. చాకలి చౌడారం గ్రామ అధ్వాన్న పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు తెలియజేసి న్యాయం చేయడానికి కృషిచేస్తానని వారికి హామి ఇచ్చారు. అలాగే పలు గ్రామాల సమస్యలపై అధికారులతో మాట్లాడారు.

## నీలాద్రీశ్వరుణ్ణి దర్శించుకున్న ఏసిపి, సీఐ



పెనుబల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త
మండల పరిధిలోగల శ్రీ నీలాద్రీశ్వర ఆలయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఏసిపి వెంకటేష్, అశ్వారావుపేట సిఐ కరుణాకర్‌లు బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు వారిని ఆలయ మర్యాదలతో ఆహ్వానించి, శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి, సిఐలు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నల్ల దోమల నివారణకై రాత్రి వేళల్లో ఫాగింగ్



కల్లూరు, డిసెంబర్ 13, ప్రభాతవార్త
కల్లూరు గ్రామపంచాయితీ సర్పంచ్ లక్కినేని నీరజా రఘు ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో పంచాయితీ సిబ్బంది ఫాగింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నల్ల దోమ నివారణకై ఈ కార్యక్రమం చేపడుతున్న ఈ సందర్భంగా సర్పంచ్ తెలిపారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో సీజనల్ వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున విష జ్వరాలు ప్రబలకుండా దోమల నివారణకై ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

# ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతను ఇస్తుంది

**- బాధిత కుటుంబానికి శ్రీరామ్**

**లైఫ్ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన సీఐ**



*కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత ఇస్తుందని సంపాదించే వ్యక్తి చనిపోతే ఆ కుటుంబానికి అండగా ఉంటుందని కారేపల్లి సిఐ బి. తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామానికి చెందిన మామిళ్ళ లక్ష్మాబాయి గత ఐదు సంవత్సరాల క్రితం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారు. కొద్ది నెలల క్రితం ఆమె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భర్త చిన్న నర్సయ్య కు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీఐ రూ 3,36,000 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకుండా ఇన్సూరెన్స్ ఆర్థికంగా కాపాడుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థిక భద్రత కోసం ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఎలాంటి ప్రమాదం జరక్కుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ బోనస్ తో కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు. ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలని పిలుపునిచ్చారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ ట్రైడ్ ఛానల్ ఎగ్జిక్యూటివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తాము నడిపే వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించుకునే వారు తమకు తాము ఇన్సూరెన్స్ చేయించుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారు కూడా అకాల ఉత్సవాలు పడుతున్నారని వెల్లడించారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పై అవగాహన పెంచుకొని తమ తమస్థాయిలో ఇన్సూరెన్స్ పాలసీలు చేయించుకోవాలని అది భవిష్యత్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జోనల్ మేనేజర్ అట్లా సురేష్, డివిజనల్ మేనేజర్ కుంచాల చిరంజీవ, ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ పిన్ని సురేష్, బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ బి. రాంబాబు, డెవలప్మెంట్ ఆఫీసర్ రాయల భిక్షమయ్య, సేల్స్ ఆఫీసర్ కె రాంబాబు పలువురు పాల్గొన్నారు.

# గోవింద్రాల ఉన్నత పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మానిటరింగ్ టీం

*కామేపల్లి, డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

రాష్ట్ర మానిటరింగ్ లో భాగంగా జిల్లాలోని కామేపల్లి, సింగరేణి, తిరుమలాయపాలెం, కూసుమంచి, చింతకాని, కొనిజర్ల మండలాలలోని పాఠశాలలలో బుధవారం మానిటరింగ్ జరిగింది. కామేపల్లి మండలంలో గోవీంద్రాల ఉన్నత పాఠశాలలో, సింగరేణి మండలం లోని మోడల్ స్కూల్ లో, కేజీబీవీ లో జరిగిన మానిటరింగ్‌లో రాష్ట్ర మానిటరింగ్ టీం లీడర్ ప్రొఫెసర్ రవికాంత్, రమేష్ రావు, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ పెసర ప్రభాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, పాఠశాల హెచ్ఎం నాగేశ్వర్ రావు జిల్లా రిసోర్స్ గ్రూప్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత పాఠశాలలలో అమలు పరుస్తున్న ఉన్నతి, లక్ష్య, ప్రాథమిక పాఠశాలలో అమలు పరుస్తున్న తొలిమెట్టు అకడమిక్ కార్యక్రమాలను పరిశీలించి, అమలులో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించడానికి కావలసిన సపోర్ట్ ఇవ్వడానికి గాను ప్రతీ నెలా అకడమిక్ మానిటిరింగ్ జరుగుతుంది. ప్రతీ టీచర్ తాను బోధించే ప్రతే తరగతి బోధనా అంశాలను తర్వాత పీరియడ్‌లో సాధన చేయించాలి. తద్వారా అందరు పిల్లలు తరగతి వారి, విషయ వారి ఆశించిన అభ్యసన ఫలితాలు సాధిస్తారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

*వైరా,డిసెంబర్13,ప్రభాతవార్త:*

వైరా మండలం గన్నవరం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని కోరారు. సోనియాగాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృతనిశ్చయంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, సర్పంచ్ వేమిరెడ్డి విజయలక్షినమ, సొసైటీ డైరెక్టర్ కోటారెడ్డి, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు ఏడి బాబురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# బాలికలు తమహక్కులను సద్వినియోగం చేసుకోవాలి

*గార్ల, డిసెంబర్13 ప్రభాతవార్త:*

బాలికలు తమహక్కుల గూర్చి తెలుసుకొని ఆహక్కులను అందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు నలమాస అరుణ అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రంలో ఆద్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధి బాలికల పాఠశాలలో ప్రత్యేక అధికారిణ ఉషారాణి అద్యక్షతన బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు సమాజంలో అమ్మాయిలను, అబ్బాయిలతో సమానంగా చూడాలని, బాలికలు నిత్యం పోషకాఆహరం తీసుకొని భవిష్యత్‌లో ఆరోగ్యంగా గొప్పగా ఎదగాలని సూచించారు. సమాజంలో ఎక్కడికి వెళ్ళినా ఆత్మస్థైర్యంతో మనోధైర్యంగా ముందుకు సాగాలని, కొత్తవారితో, ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌ల పట్ల చాల జాగ్రత్తగా ఉండాలని పిల్లల అక్రమ రవాణ తదితర విషయాల పట్ల అవగాహన కల్పించారు. బాలికలు ఆపదలో ఉన్నా, ఆపద పొంచిఉన్నా హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 181, 100, 1930 లకు కాల్‌చేయాలని సూచించారు. అనంతరం స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్య వివాహాలు, బ్రూణహత్యలు, లైంగిక వేదింపులు విషయాలపై వ్యాసరచన పోటీలను నిర్వహజంచడం జరిగింది. ప్రతిభకనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారిణ ఉషారాణి, చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ వెంకటేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సంపూర్ణ, చైల్డ్‌లైన్ టీం సరోజ, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది సంధ్యారాణి, రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, పాల్గొన్నారు.




## ఆటల పోటీలను దివ్యాంగులు సద్వినియోగం చేసుకోండి



*నేలకొండపల్లి, డిసెంబర్ 13 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 15వ తేదీన ఖమ్మం నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నందు మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు జిల్లా స్దాయిలో నిర్వహించనున్న ఆటల పోటీలను సద్వినియోగం చేసుకోవాలని టిడిజేఏసి చైర్మన్ పివి చలమయ్య బుధవారం స్దానిక విలేకరులకు తెలిపారు. దివ్యాంగుల ఆటల పోటీల విషయమై ఖమ్మం నగరంలోని మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ కార్యాలయం నందు ఆశాఖ అధికారి వివిద సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ పోటీలలో పాల్గొనదల్చిన దివ్యాంగులు ఈనెల 14వ తేదీన తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. ఈ పోటీలలో అంధులకు రన్నింగ్, షాట్‌పుట్, చెస్ పోటీలు, బదిరులకు రన్నింగ్, షాట్‌పుట్, క్యారమ్స్, చెస్ పోటీలు, శారీరకము వారికి రన్ని ంగ్, చెస్, షాట్‌పుట్, జావెలిన్‌త్రో, క్యారమ్స్, వీల్‌చైర్ లేదా ట్రైసైకిల్ రేస్ పోటీలు, బుద్ధిమాంధ్యం వారికి రన్నింగ్, చెస్, షాట్‌పుట్, క్యారమ్స్ పోటీలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఇతర వివరాల కోసం మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్దుల సంక్షేమశాఖ అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు.

## కొత్త ఓటర్లను నమోదు చేయించండి

*కామేపల్లి,డిసెంబర్ 13, ప్రభాతవార్త :*

పద్దెనిమిది ఏళ్ల నిండిన యువతి, యువకులను ఓటుహక్కు కోసం ధరఖాస్తు చేసుకునేలా చూడాల్సిన బాధ్యత బూతు లెవెల్ అధికారులదేనని కామేపల్లి మండల తహసీల్దార్ సిహెచ్ సుధాకర్ స్పష్టం చేశారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాయంలో జరిగిన బూతు లెవెల్ అధికారుల సమావేశంలో ఆయన పాల్గొని, దిశనిర్దేశం చేశారు. ఓటర్ల జాబితాలో మరణాలు ఉంటే వెంటనే నోటీసులు జారీ చేసి తొలగించాలన్నారు.

## కనకయ్య కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు





*కామేపల్లి,డిసెంబర్ 13 , ప్రభాతవార్త :*

ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య అత్యిధిక మెజార్టీతో గెలిచినందుకు కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాలువా కప్పి సత్కరించారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జాస్తిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కూడా కోరం ను కలసి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కపి సత్కరించారు.

## క్రైస్తవుల నుండి నామినేషన్ల స్వీకరణ

*మహబూబాబాద్,డిసెంబర్13,ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ ఫైనాన్స్ కార్పోరేషన్ ఉత్తమ సేవ, ప్రతిభ కనబర్చిన సంస్థల నుండి నామినేషన్లు స్వీకరిస్తున్నామని ఈనెల15న చివరి తేదీ అని జిల్లా మైనార్టీల సంక్షేమ శాఖ అధికారి బి.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

# వైద్యాధికారులు మాతాశిశు ఆరోగ్య పరిరక్షణకు శ్రద్ధ వహించాలి





## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, డిసెంబర్ 13 – ప్రభాతవార్త:** వైద్యాధికారులు మాతాశిశు ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయం మినీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖాధికారులతో మాత, శిశు మరణాలపై సమీక్షించారు. మాతృ, శిశు మరణాలపై పర్ణశాల, దుమ్ముగూడెం, అశ్వారావుపేట ఆరోగ్య కేంద్రాల్లో జరిగిన మరణాలకు సంబంధించి కారణాలను సంబంధిత వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గర్భం నిర్ధారణ జరిగిన నాటి నుంచి ఏఎన్ఎంలు, ఆశాలు, కార్యకర్తలు గర్భిణీల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేఉయాలని అన్నారు. హైరిస్కు ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని చెప్పారు. హైరిస్కు ఉన్న మహిళల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదం నుంచి రక్షించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. సకాలంలో అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించాలని ఆదేశించారు. ప్రసవానికి ఆస్పత్రికి వచ్చిన సమయాల్లో తక్షణమే వైద్య సేవలు అందించాలని చెప్పారు. సీరియస్ అయిన తదుపరి ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తున్నారని, దానివల్ల ప్రమాదం పొంచి ఉన్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వల్ల మాతృమరణాలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా ఇంటింటికెళ్లి ఆరోగ్య పరిరక్షణ జాగ్రత్తలు పాటించే విధంగా పర్యవేక్షణ చేయాలని అన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ శిరీష, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు రాజ్‌కుమార్, డాక్టర్ సుకృత, భద్రాచలం ఆస్పత్రి పర్యవేక్షకులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ చైతన్య, డాక్టర్ సరళి, డాక్టర్ సింధు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, ప్రభాతవార్త



సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్ర శేఖర్‌రావును బు ధవారం ఆ సుపత్రిలో పరామర్శించారు. త్వం ˇగా కోలుకోని ప్రజల ముందుకు రావాలని ఆకాంక్షించారు.

# కేసీఆర్‌కు ఎంపీ రవిచంద్ర పరామర్శ

ఖమ్మం, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును రా జ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మంగళవారం రాత్రి యశోద ఆసుపత్రిలో చికిత్స పరామర్శించారు. రాష్ట్ర ప్రజలు మొండుగా ఉన్నాయని, త్వరితగతిన కోలుకుని ప్రజాసేవకు పునరంకితం కావాలని ఈ సందర్భంగా రవిచంద్ర సీఎం కేసీఆర్‌ను కోరారు.



# సింగరేణి డేలో స్టాల్స్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## -మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 13 ః** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఈ నెల 23న సింగరేణి వేడుకల్లో భాగంగా స్టాల్స్ కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. సింగరేణి దినోత్సవం సందర్భంగా తినుబండారాలు, వివిధ రకాల స్టాల్స్ కంపెనీ నిబంధనలకు అనుగుణంగా పెట్టుకునుటకు ఆసక్తి గల వారు ఈ నెల 22న సాయంత్రం 5 గంటల లోపు స్థానిక జీఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్టుమెంటు నందు అందజేసి తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

**హరిత గృహం పోటీలకు ధరఖాస్తులు...**

ఈ నెల 23న సింగరేణి దినోత్సవ వేడుకల్లో భాగంగా పీవీ కాలనీ, బంగ్లాస్ ఏరియాలో కంపెనీ క్వార్టర్స్ నందు ఉత్తమ హరిత గృహం కోసం ధరఖాస్తులు సింగరేణి ఉద్యోగుల నుంచి కోరడం జరుగుతుందని ఈ నెల 19న ధరఖాస్తులను జీఎం కార్యాలయంలోని పర్యావరణ విభాగం అధికారి జె.శ్రీనివాసరావుకు అందజేసి పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ ఎంపికకు కమిటీ సభ్యులు కాలనీల్లో ఈ నెల 20న పర్యటించనున్నారని తెలిపారు.

# మత్స్యావతారంలో పర్ణశాల రామయ్య





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బుధవారం అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేక పూజలు అనంతరం శ్రీస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకీల్లో ఊరేగింపుగా తీసుకుని వచ్చి మండపంలో ఆశీనులను చేశారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మత్స్యావతార విశిష్టతను వివరించారు. శ్రీ మహా విష్ణువు ధరించిన అవతారాల వరుసలో మొట్టమొదటి అవతారం మత్స్యావతారం. ఈ అవతారానికి సంబంధించి రెండు గాధలు ఉన్నాయి. ఒకటి జ్ఞాన నిధులైన వేదాలను బ్రహ్మ దగ్గర నుండి అపహరించి, వాటిని సముద్ర అడుగులో దాచి ఉంచినప్పుడు బ్రహ్మకోరికపై మహావిష్ణువు సముద్రంలో దాగి ఉన్న సోమకాసురుని సంహరించడానికై మత్స్య అవతారం ధరించి మహావిష్ణువు సముద్రంలోపలికి వెళ్ళి అక్కడున్న రాక్షసుడిని సంహరించి వేదాలను తిరిగి బ్రహ్మకు అందిస్తాడు. రెండవది .. జలప్రళయం నుండి నావలో ఉన్న వైవస్వత మనువును, సప్త ఋషులను, సృష్టికి అవసరమైన విత్తనాలను, ఔషధాలను రక్షించాడు. వేదరక్షణ కొరకు మహావిష్ణువునే చేపగా మారి ధర్మాన్ని మనం రక్షిస్తే .. ధర్మం మనల్ని రక్షిస్తుందని సకల జనులకు తెలిసే విధంగా రాక్షసుడిని సంహరించి ధర్మాన్ని తిరిగి నిలబెట్టడం ద్వారా ఈ అవతారం యొక్క విశిష్టతను తెలియజేస్తుంది. చేప నీటిలో అతివేగంగా ఎలా ప్రయాణించి గమ్యం చేరుకుంటుందో మనిషి కూడా ధర్మరక్షణార్థం అదేవిధంగా స్పందించాలని దీని సారాంశం. మత్స్యావతారంలో ఉన్న రాముడిని దర్శించడం వలన కేతుగ్రహ బాధలు తొలుగుతాయని పండితులు వివరించారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మైదుకూరుకు చెందిన కే.ఉదయ్‌కుమార్ శ్రీరామవనవాసంపై చేసిన హరికథ భక్తులను ఆకట్టుకుంది. సాయంత్రం 4.30 నిమిషాలకు శ్రీస్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమార్ ఆచార్యులు, అమరవాది కృష్ణమాచార్యులు, ఆలయ ఏఈవో శ్రవణ్‌కుమార్, అనిల్, రామారావు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్,ఇంచార్చ్ ప్రసాద్, రాము, శివ, శేషం కిరణ్‌కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు. కాగా నేడు శ్రీస్వామి వారి కూర్మావతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా :
తిరుమలాయపాలెం,
కూసుమంచి,
వేంసూరు,
ఏన్కూరు
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364